ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -31 పేజీలు - 08 వెల - 06/-
మంగళవారం 13 మే 2025

## ఉగ్రవాదులను ఉసిగొల్పితే
# మీ అంతమే

### పాకిస్థాన్ కు మోదీ తీవ్ర హెచ్చరిక

- ఖబర్దార్ పాక్...చీల్చి చెండాడుతాం
- ఉగ్రవాదులను ఉసిగొల్పితే చావుదెబ్బ కొడతాం
- ఉగ్రవాదుల మాటున అణు బెదిరింపులను సహించం
- మీతో చర్చలంటూ సాగితే..ఉగ్రవాదం..పివోకే పైనే
- ఇందులో మూడో వ్యక్తి జోక్యాన్ని కూడా సహించం
- నీళ్లూ..రక్తం కలసి ఒకేచోట పారలేవు
- ఉగ్రవాదంతో వాణిజ్యం కలసి సాగలేదు
- ఆపరేషన్ సిందూర్ విజయవంతం
- పాక్‌లో ఉగ్రవాదులను చావుదెబ్బకొట్టాం
- ఉగ్రతండాలను తుదముట్టించాం
- త్రివిధ దళాలు ఎప్పుడూ దాడులకు సిద్దమే
- మన సైనిక శక్తిని చాటిన దళాలకు సెల్యూట్
- మనసత్తా ఏమిటో ప్రపంచం కూడా చూసింది
- జాతిని ఉద్దేశించి ప్రధాని మోడీ ఉద్వేగ పూరిత ప్రసంగం





**న్యూఢిల్లీ,మే 12 (రిపబ్లిక్ న్యూస్)**
పాకిస్తాన్ కాచుకో..ఇకముందు ఎలాంటి పిచ్చి వేషాలు వేసినా నామరూపాల్లేకుండా తుదముట్టిస్తామని ప్రధాని మోడీ హెచ్చరించారు. ఆపరేషన్ సింధూర్‌ను తాత్కాలికంగానే పక్కన పెట్టాం..పూర్తిగా ఆపేయలేదని, ఎలాంటి టెర్రర్ అటాక్ జరిగినా ఇక దానిని యుద్దంగానే పరిగణిస్తామని ప్రధాని మోడీ ఘాటుగా హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ భూభాగంలో టెర్రరిస్ట్ క్యాంపులను ధ్వంసం చేశామని ప్రకటించారు. అలాగే మన సత్తా ఏమిటో ప్రపంచానికి, ముఖ్యంగా పాకిస్థాన్‌కు చాటాని అన్నారు. ఈ క్రమంలో సైనిక దళాలకు ఆయన సెల్యూట్ చేశారు. పాక్‌తో చర్చలంటూ జరిగితే... టెర్రరిజం, ఆక్రమిత కాశ్మీర్‌పైనే ఉంటుందన్నారు. ఇందులో మూడో వ్యక్తి జోక్యాన్ని కూడా సహించబోమన్నారు. ఆపరేషన్ సిందూర్ తరవాత ప్రధాని మోడీ సోమవారం రాత్రి జాతిని ఉద్దేశించి ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. టెర్రరిజం, భారత్‌పై దాడులు, అమాయక ప్రజల ఉచకోతలను ప్రధానంగా ప్రస్తావించారు. పహల్‌గామ్ ఊచకోత వ్యక్తిగతంగా తనను ఎంతగానో కలచి వేసిందన్నారు

మిగతా 2లో

## ఆపరేషన్ సింధూర్
# విజయవంతం

- ఉగ్రస్థావరాలు లక్ష్యంగా భారత్ దాడి
- పాక్ పౌరులకు నష్టం కలగుండా దాడులు
- ఆధునిక వ్యవస్థతో పాక్‌ను నిర్వీర్యం చేశాం
- అణుస్థావరంపై దాడి తమ లక్ష్యంలో లేదు
- ఎయిర్ మార్షల్ ఎ.కె.భార్తీ వెల్లడి




**న్యూఢిలీమే 12 (రిపబ్లిక్ న్యూస్)** పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో భారత్ చేపట్టిన ఆపరేషన్ విజయవంతమైందని ఎయిర్ మార్షల్ ఎ.కె. భార్తీ వెల్లడించారు. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా దాడులు చేశామన్నారు. పాక్‌లో సామాన్య పౌరులకు ఎటువంటి నష్టం జరగలేదని తెలిపారు. పాక్ వైపు నుంచి దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టామన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఏర్పాటు- చేసిన విలేకర్ల సమావేశంలో పలువురు ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆ క్రమంలో ఎయిర్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ ఎయిర్ మార్షల్ ఎ.కె.భార్తీ మాట్లాడుతూ..

మిగతా 2లో

## విద్యుత్ చార్జీలు
# పెంచం

### జగన్ హయాంలో విద్యుత్ శాఖ దుర్వినియోగం

### విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్




2లో

## ఆర్టీఐ కమిషనర్లను
### నియమించిన తెలంగాణ ప్రభుత్వం

**నలుగురు ఆర్టీఐ కమిషనర్ల నియామకం**
**పీవీ శ్రీనివాసరావు, మొహసినా పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్యరెడ్డికి బాధ్యతలు**




**హైదరాబాద్,మే 12 (రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన నియామకాలు చేపట్టింది. రాష్ట్ర సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కమిషనర్లుగా నలుగురిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గత కొంతకాలంగా ఈ పదవులు ఖాళీగా ఉండటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.నూతనంగా నియమితులైన వారిలో పీవీ శ్రీనివాసరావు, మొహసినా పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్యరెడ్డి ఉన్నారు. పౌరులకు సమాచారం అందించడంలో ఆర్టీఐ చట్టం కీలక పాత్ర పోషిస్తున్న విషయం విదితమే.ఈ నలుగురు కమిషనర్ల నియామకానికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులను ప్రభుత్వం విడుదల చేసింది. వీరు త్వరలోనే బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడంలో సమాచార కమిషన్ పాత్ర అత్యంత ముఖ్యమైనది.

## నర్సుల సేవలు
# అనన్య సామాన్యం

### రోగుల పాలిట వారు మాతృమూర్తులు

### -పలువురు నర్సులను సత్కరించిన పవన్ కళ్యాణ్



2లో

## టెస్ట్ క్రికెట్ కు కోహ్లీ గుడ్ బై



టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు గుడ్ బై చెప్పారు. తాజాగా రిటైర్ మెంట్ ప్రకటిస్తూ ఇన్‌స్టాలో భావోద్వేగభరిత పోస్ట్ చేశారు. భారత్ తరఫున కోహ్లీ దాదాపు 14 ఏళ్ల పాటు టెస్టులకు ప్రాతినిధ్యం వహించారు. ఇది తనకెంతో గర్వకారణమని కోహ్లీ చెప్పారు. 2011లో వెస్టిండీస్ తో మ్యాచ్ ద్వారా ఆయన టెస్టుల్లో అరంగేట్రం చేశారు. తన కెరీర్‌లో కోహ్లీ 123 టెస్టు మ్యాచ్‌లు ఆడి 30 సెంచరీలు, 31 హాఫ్ సెంచరీలతో మొత్తం 9,230 పరుగులు చేశారు. 2025 జనవరి 3న ఆస్ట్రేలియాతో కోహ్లీ చివరి టెస్టు ఆడారు. కాగా, ఇటీవలే రోహిత్ శర్మ కూడా టెస్ట్ క్రికెట్ కు రిటైర్ మెంట్ ప్రకటించడం తెలిసిందే. రోహిత్ రిటైర్ మెంట్ ప్రకటించిన రోజుల వ్యవధిలోనే కోహ్లీ కూడా టెస్ట్ క్రికెట్ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించడం గమనార్హం.

**-మే 12 (రిపబ్లిక్ న్యూస్)**

## ఏపీలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ
# గెస్ట్ లెక్చరర్ల జీతాలు పెంపు

**మంత్రి నారా లోకేశ్ చొరవతో ప్రభుత్వ నిర్ణయం**
**గంట పారితోషికం రూ.150 నుంచి రూ.375కు పెంపు**
**నెల గరిష్ఠ వేతనం రూ.27,000గా నిర్ధారణ**
**1,177 మందికి లబ్ధి... ఉత్తర్వులు తక్షణం అమల్లోకి!**



**అమరావతి,మే 12 (రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. వారి పారితోషికాలను గణనీయంగా పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవారం నాడు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు (జీఓ) జారీ చేసింది. పెంచిన వేతనాలు తక్షణమే అమల్లోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.తాజాగా విడుదల చేసిన జీఓ ప్రకారం, గెస్ట్ లెక్చరర్లకు ప్రస్తుతం గంటకు చెల్లిస్తున్న రూ.150 పారితోషికాన్ని రూ.375 కు పెంచారు.

మిగతా 2లో

## నకిలీ మద్యంతో రాష్ట్రంలో
# పెరిగిన జబ్బులు

### కాలేయ, కిడ్నీ వ్యాధులు గుర్తింపు

### - నకిలీ మద్యం తయారీకి జగన్ అనుమతి

### నర్సుల దినోత్సవంలో మంత్రి సత్యాకుమార్ యాదవ్



2లో

# ఉగ్రవాదులను ఉసిగొల్పితే మీ అంతమే

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలంతా ఒక్కటిగా ఈ ఘటనపై శాస్తి జరగాలని కోరుకున్నారని, ప్రజల ఆకాంక్షల మేరకు భారత రక్షణ దళాలు వందమంది టెర్రరిస్టులను సమూలంగా సర్వనాశనం చేశాయని అన్నారు. ఉగ్రవాదుల తండాలను ధ్వంసం చేశాయని, ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా మన సైన్యం వారిని దెబ్బతీసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైనికుల పరాక్రమం, సాహసాలకు సెల్యూట్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ చర్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుదముట్టిస్తామని స్పష్టం చేశారు. అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే సహించేది లేదని పాకిస్థాన్‌ను గట్టిగా హెచ్చరించారు. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయని, ఇందులో ఎలాంటి అనుమానం లేదని ప్రకటించారు. గడిచిన నాలుగు రోజులుగా భారత సైన్యం సామర్థ్యాన్ని, సంయమనాన్ని చూస్తున్నాం. నిఘా వర్గాల సామర్థం, శాస్త్రసాంకేతిక సామర్థ్యాన్ని దేశం చూసింది. మన దేశం అసమాన వీరత్వాన్ని ప్రదర్శించింది. సైన్యం సాహసం, పరాక్రమాన్ని దేశం చూసింది. భారత రక్షణ దళాలు చూసిన ధైర్య సాహసాలు దేశానికి తలమానికం. పహల్గాంలో ఉగ్రవాదులు మతం పేరి అడిగి మరీ కుటుంబ సభ్యుల ముందు కాల్చి చంపారు. ఈ ఉగ్రదాడితో దేశమంతా నివ్వెర పోయింది. ఉగ్రవాద దాడులపై ప్రతి హృదయం జ్వలించింది. పౌరులు, పార్టీలు అన్నీ ఏకతాటిపైకి వచ్చి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలబడ్డాయి. భారతీయ మహిళల నుదిటిపై సిందూరం తుడిచేసే వారికి ఎలాంటి బుద్ధి చెప్పాలో అదే ఆపరేషన్ సిందూర్. ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా భారత్ దెబ్బతీసింది. ఉగ్రవాదుల శిబిరాలపై భారత మిసైళ్లు, డ్రోన్లు కచ్చితమైన లక్ష్యంతో దాడులు నిర్వహించాయి. బహావల్‌పూర్, మురుద్కే లాంటి తీవ్రవాద స్థావరాలపై దాడి చేసి భీతావహ పరిస్థితిని భారత్ సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులు, ఉగ్రవాద సానుభూతిపరులకు ఏం చేస్తుందో భారత్ చెప్పింది. పాక్ గర్వంగా చెప్పుకొనే మిసైళ్లను ధ్వంసం చేశాం. పాకిస్థాన్ విమానాలు గాల్లోకి ఎగరలేని పరిస్థితిని భారత్ తీసుకొచ్చింది. భారత్ చర్యలకు బెంబేలెత్తిపోయిన పాకిస్థాన్ కాల్పుల విరమణకు ప్రపంచం మొత్తాన్ని వేడుకుంది. పాక్ డీజీఎంవో కాల్పుల విరమణ చర్చలకు పరిగెత్తుకుంటూ వచ్చారని అన్నారు. ఓ రకంగా చెప్పాలంటే కాళ్ల బేరానికి వచ్చారని అన్నారు. రెండున్నర దశాబ్దాలుగా పాక్‌లో విచ్చలవిడిగా తిరుగుతున్న ఉగ్రవాద తండాలను ఒక్క దెబ్బతో భారత్ తుడిచిపెట్టింది. భారత్‌కు వ్యతిరేకంగా పాక్ నుంచి కుట్రలు పన్నుతున్న ఉగ్రతండాలను తుదముట్టించింది. భారత్ దెబ్బకు పాక్ నిరాశనిస్పృహల్లో కూరుకుపోయింది. అచేతనావస్థకు చేరుకుంది. దాడులతో ఏటూ పాలుపోని పాక్.. భారత్‌లోని జనావాసాలు, పాఠశాలలపై దాడికి దిగింది. పాక్ నుంచి ప్రయోగించిన డ్రోన్లు, మిసైళ్లను భారత్ క్షిపణి రక్షణ వ్యవస్థ సరిహద్దులు దాటకుండానే కూల్చేసింది. పాక్ రక్షణ వ్యవస్థలను భారత క్షిపణులు ఛిన్నాభిన్నం చేశాయి. పాక్ గర్వంగా చెప్పుఒకనే మిసైళ్లు, రక్షణ వ్యవస్థల్ని నిర్వీర్యం చేసింది. పాక్ వైమానిక స్థావరాలు, రాడార్ స్టేషన్లలో భారత్ మిసైళు ॥ విధ్వంసం సృష్టించాయి. పాక్ యుద్ధ విమానాలు గాలిలోకి తిరగలేని స్థితిని భారత్ కల్పించంది. ఇందులో భారత స్వయం సమృద్ధికి సంబంధించిన టెక్నాలజీ కూడా ఉందన్నారు. ప్రపంచానికి తాము ఇదే చెప్పదల్చుకున్నామని అన్నారు. ఇకముందు టెర్రరిజంతో బ్లాకమెయిల్ చేస్తే ఊరుకునేది లేదన్నారు. పాక్ కూడా టెర్రిజానన్ని పక్కన పెట్టకుంటే అదే ఓనాడు ఆదేశాన్ని కబళిస్తుందని కూడా హెచ్చరించారు. ఎలాంటి దుస్సాహసానికి పాక్ తెగబడినా భారత్ దళాలు చావు దెబ్బ కొట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. సర్జికల్ ÷–టస్రైక్స్, బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్.. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని విస్పష్టంగా చెప్పాయి. ఉగ్రవాదంపై భారత్ షరతుల మేరకే చర్చలు ఉంటాయి. భారత్ నిర్ణయాలకు అనుగుణంగానే చర్చలు సాగుతాయి. పాకిస్థాన్ అణు బ్లాక్‌మెయిలింగ్ ఇక సహించేది లేదు. అణుశక్తి, అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే, భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. ఉగ్రవాదం ఏ రూపంలో ఎక్కడ ఉన్నా భారత్ తుదముట్టించి తీరుతుందని ప్రధాని మోదీ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు గట్టిగా హెచ్చరికలు పంపారు. ఇకపోతే భవిష్యత్‌లో పాక్‌తో టెర్రిరిజం, పివోకేలపైపే చర్చలు సాగుతాయన్నారు. అలాగే రక్తం, నీళ్లు ఒకేచోట్ ప్రవహించవన్నారు. ఉగ్రవాదం, వాణిజ్యం కలసి సాగలేవన్నారు. భారత ప్రజల రక్షణ విషయంలో రాజీలేదన్నారు. ఈరోజు బుద్ధ పూర్ణిమ అంటూ..శాంతితో పాటు శక్తి కూడా కలసి ఉంటుందన్నారు. ఈ యుగం ఉగ్రవాదానికి చోటు లేదన్నారు. అలాగే యుద్ధాలకు కూడా వర్తించదన్నారు. శాంతిని భారత్ ఎప్పుడూ కోరుకుంటుందని, అలాగని చేతులు ముడుచుకుని కూర్చోదన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో బలగాలు ఎంతో ధైర్యాన్ని ప్రదర్శించాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మన సైన్యం చూపిన తెగువకు సెల్యూట్ చేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా భారత సైన్యానికి, శాస్త్రవేత్తలకు సెల్యూట్ చేస్తున్నట్లు–ప్రధాని మోదీ ప్రకటించారు. అమాయక పౌరులను ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశం వీరత్వాన్ని చాటుకుందన్నారు. మన మహిళల సిందూరాన్ని దూరం చేస్తే.. ఏమవుతుందో చూపించామని చెప్పారు. ఉగ్రవాదులపై దాడులకు సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని గుర్తు చేశారు. సైన్యం చేసిన దాడికి పాకిస్థాన్ సైతం నివ్వెర పోయిందన్నారు. పాకిస్థాన్ నిఘా, సాంకేతికత భారత్ ముందు తేలిపోయిందని పేర్కొన్నారు. ఉగ్రవాదులను నియంత్రించాల్సిన పాక్ మనపై ఎదురు దాడి చేసిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్ మన స్కూల్స్, ఆస్పత్రులు, గురుద్వారాలను టార్గెట్ చేసిందని వివరించారు. పాకిస్థాన్ డ్రోన్లు, మిస్సైల్స్ కూల్చివేశామని ప్రధాని మోదీ తెలిపారు. పాక్ మిస్సైల్స్ భారత్‌లోకి రాలేకపోయాయన్నారు. మనం మాత్రం పాకిస్థాన్ గుండెల్లో బాంబులు పేల్చామని చెప్పారు. పాకిస్థాన్‌లోని ఎయిర్‌బేస్‌లను సైతం ధ్వంసం చేశామన్నారు. మన దెబ్బకు పాకిస్థాన్ విలవిలలాడిపోయిందని ప్రధాని మోదీ గర్వంగా చెప్పారు. భారత్‌ను ఎదుర్కో లేక ప్రపంచ దేశాల సాయాన్ని పాకిస్థాన్ కోరిందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేశారు.

పాకిస్థాన్ చర్యలను బట్టే మన చర్యలు ఉంటాయని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడ్డా తిప్పికొడతామన్నారు. పాక్ అణు బ్లాక్ మెయిలింగ్‌ను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని తెలిపారు. త్రివిధ దళాలు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఉగ్రవాదం అంతానికి అన్నిరకాల వ్యూహాలతో సిద్ధంగా ఉన్నామని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. పాక్ తోక జాడిస్తే తీవ్ర పరిణామాలు తప్పవంటూ ఆ దేశాన్నిహెచ్చరించారు. భారత్ ఎప్పుడూ శాంతినే కోరుకుంటుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# ఆపరేషన్ సింధూర్ విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)

మన సైన్యానికి, ప్రజలకు పెద్దగా నష్టం జరగకుండా చూశామని ఆయన పేర్కొన్నారు. దాయాది దేశంలో జరిగిన నష్టానికి పాకిస్థాన్ ఆర్మీదే బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. అత్యాధునిక క్షిపణి రక్షణ వ్యవస్థతో పాక్ క్షిపణులు, డ్రోన్లను తిప్పికొట్టామని చెప్పారు. చైనా తయారు చేసిన పీఎల్ 15 క్షిపణిని నేలకూల్చామన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో స్వదేశీ తయారీ ఆకాశ్‌ను సమర్థంగా వినియోగించామని ఎ.కె.భార్తీ వెల్లడించారు. మన కౌంటర్ సిస్టం టర్కీ డ్రోన్లనే కాదు.. దేనినైనా పడగొట్టగలమన్నారు. దేశీయ పరిజ్ఞానం గొప్పగా ఉందని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత సైన్యం పాకిస్థాన్‌లోని కిరానా హిల్స్‌ను లక్ష్యంగా చేసుకోలేదని ఎయిర్ చీఫ్ మార్షల్ ఏకే భారతి వెల్లడించారు. పాకిస్థాన్‌లోని అణుస్థావరాన్ని భారత్ లక్ష్యంగా చేసుకున్నట్లు జరుగుతోన్న ప్రచారాన్ని తోసిపుచ్చారు. ఆపరేషన్ సింధూర్‌పై త్రివిధ దళాల అధికారులు నిర్వహించిన సమావేశంలో ఈ అసత్య ప్రచారంపై స్పష్టత ఇచ్చారు. పాకిస్థాన్ తన అణ్వాయుధాలను కిరానా హిల్స్ వద్ద నిల్వ చేస్తుందని చెప్పినందుకు థ్యాంక్స్. అక్కడ ఏమైనా ఉండనీ.. మేం మాత్రం ఆ హిల్స్‌ను టార్గెట్ చేయలేదు. మేం లక్ష్యంగా చేసుకున్నామని చెప్పిన జాబితాలో అది లేదని ఎయిర్ చీఫ్ మార్షల్ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ అణు స్థావరంపై దాడి గురించి అనేక వార్తలు చక్కర్లు కొట్టాయి. అణ్వాయుధాలను నిల్వచేసి ఉండొచ్చని చెప్తున్న హిల్స్.. సర్గోధా వైమానిక స్థావరానికి దగ్గర ఉన్నాయని వాటి సారాంశం. ఆ వైమానిక స్థావరాన్ని భారత్ టార్గెట్ చేసినట్లు– మన సైన్యం ధ్రువీకరించగానే ఆ ఊహాగానాలు మరింత ఊపందుకున్నాయి. పాక్‌లో ఇటీవల సంభవించిన భూకంపాలకు.. అణు నిల్వలు ఉంచిన ప్రదేశాన్ని ఢీకొట్టడానికి ముడిపెట్టిన సిద్ధాంతాలు చక్కర్లు కొట్టాయి. వీటన్నింటికి తాజాగా నిర్వహించిన




మీడియా సమావేశంలో ఏకే భారతి చెక్ పెట్టారు. పాకిస్థాన్ సేనలు ఉగ్రవాదులకు అండగా నిలిచాయని, ఈ పోరాటాన్ని తమ పోరాటంగా మలచుకున్నాయని పేర్కొన్నారు. దీంతో భారత సైన్యం దీటుగా జవాబు ఇచ్చిందని చెప్పారు. పాకిస్థాన్ సైన్యానికి ఏదైనా నష్టం వాటిల్లితే దానికి వారే బాధ్యులని స్పష్టం చేశారు. పాకిస్థాన్ దాడుల సమయంలో భారత గగనతల రక్షణ వ్యవస్థలు శత్రుదుర్భేద్యంగా నిలిచాయని, దాయాది ఆటలు సాగనివ్వలేదన్నారు. అనంతరం పాక్‌లోని నూర్‌ఖాన్, రహీమ్‌యార్‌ఖాన్ ఎయిర్‌బేస్‌లపై దాడి దృశ్యాలను ప్రదర్శించారు. జైష్, లష్కరే నేతల పేర్లతో గందరగోళం సృష్టించేందుకు పాక్ ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. తమ పోరాటం ఉగ్రవాదులతోనే కానీ.. పాకిస్థాన్‌తో కాదని ఆయన తేల్చి చెప్పారు. అయితే ఉగ్రవాదులు కొన్నాళ్లుగా తమ వ్యూహాలను మార్చుకుంటున్నారన్నారు. ఈ యుద్ధంలో ఏయే ఆయుధాలు ఉయోగించామో వెల్లడించలేమని ఆయన పేర్కొన్నారు. ఇదొక వినూత్నమైన యుద్ధమన్నారు. గతంలోలాగా ఉండదన్నారు. సాంకేతిక పరిజ్ఞానం బాగా పెరిగిపోయిందని చెప్పారు.తమ పోరాటం తీవ్రవాదుల మౌలిక సదుపాయాలపై దాడులు చేయడంపై మాత్రమేనని స్పష్టం చేశారు. ఉగ్రవాదులకు పాకిస్తాన్ ఆర్మీ మద్దతుగా నిలబడుతోందని గుర్తు చేశారు. సరిహద్దుల వద్ద భారత వాయిసేన.. తన ఆయుధ సంపత్తితో ఎదుర్కుందని వివరించారు. ఉగ్రవాదులకు అండగా నిలిచినందుకు.. భారత వాయుసేన ఆగ్రహాన్ని పాకిస్థాన్ చవి చూడాల్సి వచ్చిందన్నారు. దేశీయంగా తయారైన గగనతల రక్షణ వ్యవస్థ పాకిస్తాన్ పంపిన డ్రోన్లను కూల్చి వేసిందని చెప్పారు. శత్రు దేశానికి సంబంధించిన దాడులు అడ్డుకోవడంలో భారత వాయిసేన సమర్థవంతంగా వ్యవహరించిందని ఆయన స్పష్టం చేశారు. పాకిస్తాన్ ప్రయోగించిన దీర్ఘ శ్రేణి క్షిపణులకు సంబంధించిన కూల్చివేసిన శకలాలను తాము దేశ ప్రజలకు చూపిస్తున్నాన్నారు. లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ మాట్లాడుతూ.. అమాయక ప్రజలపై పాక్ దాడులకు తెగబడిందని మండిపడ్డారు. పహల్గామ్‌లో అమాయక పర్యాటకులను చంపారని ఆయన గుర్తు చేశారు. అయితే తాము ముందే ఎయిర్ డిఫెన్స్ సిస్టం సిద్ధం చేశామన్నారు. మన ఎయిర్ డిఫెన్స్ బలమైన గోడలా నిలిచిందని చెప్పారు. బహుళ ఆయుధ వ్యవస్థను అధిగమించే శక్తి పాక్‌కు లేదన్నారు. పహల్గామ్ పాపానికి మూల్యం చెల్లించారంటూ పాకిస్థాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైనిక స్థావరాలపై దాడి చేయడం అసాధ్యమని లెఫ్టినెంట్ గవర్నర్ రాజీవ్ వెల్లడించారు. అలాగే వైస్ అడ్మిరల్ ప్రమోద్ మాట్లాడుతూ.. నౌకాదళం పటిష్ట నిఘాతో దాడులను తిప్పికొట్టిందని చెప్పారు. గగనతల దాడులను తక్షణమే పసిగట్టి వాటిని నిలువరించామని ఆయన స్పష్టం చేశారు. ఎయిర్ క్రాఫ్ట్ కేరియర్లు, రాడర్లు సైతం వినియోగించా మని చెప్పారు. ఫ్లీట్, ఎయిర్ డిఫెన్స్‌ను సమర్థంగా వినియోగించామని పేర్కొన్నారు. డ్రోన్లు, హైస్పీడ్ మిస్సైల్స్, హెలికాప్టర్లను సైతం వినియోగించామని గుర్తు చేశారు. నౌకదళ అడ్వాన్స్ రాడార్ల ద్వారా పాక్ డ్రోన్లను గుర్తించగలిగామన్నారు. మిగ్‌లు, హెలికాప్టర్ల ద్వారా పాక్ దాడులను గుర్తించగలిమని వైస్ అడ్మిరల్ ప్రమోద్ వివరించారు.

## నకిలీ మద్యంతో రాష్ట్రంలో పెరిగిన జబ్బులు

### నర్సుల దినోత్సవంలో మంత్రి సత్యాకుమార్ యాదవ్

విజయవాడ,**మే 12 (రిపబ్లిక్ న్యూస్)**మద్యం కుంభకోణం ద్వారా ప్రపంచం విస్తుపోయేలా వైకాపా నేతలు అవినీతికి పాల్పడ్డారని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు. ముఖ్యమంత్రే స్వయంగా డిస్టిలరీలు పెట్టడం, సొంత బ్రాండ్లు తయారు చేయించడం లాంటి విడ్డూరం ప్రపంచంలో ఎక్కడా చూడలేదన్నారు. మద్యం కుంభకోణంలో రూ.వేల కోట్ల అవినీతి జరిగిందని చెప్పారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన సదస్సులో సత్యకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వైకాపా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 2014–19 మధ్య కాలంలో 49 వేల కిడ్నీ కేసులు నమోదైతే... 2019–2024 మధ్య 91 వేలకు పెరిగాయన్నారు. కాలేయ సమస్యలకు సంబంధించిన కేసులు సైతం భారీగా పెరిగినట్లు సత్యకుమార్ తెలిపారు. న్యూరో సంబంధిత కేసులు 380 నుంచి 7,800కి పెరిగినట్లు–చెప్పారు. గత ప్రభుత్వ నేతలు నాణ్యతలేని మద్యం తయారు చేయించి లక్షల మంది ప్రాణాలతో చెలగాటమాడారని విమర్శించారు. ఇది క్షమించరాని నేరమని, బాధ్యులను కఠినంగా శిక్షించాల్సిన అవసరముందన్నారు. వైసీపీ హయాంలో లిక్కర్‌లో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరోపించారు. ప్రభుత్వాధినేతగా ఉన్న వ్యక్తి.. గత హయాంలో సొంతంగా డిస్టిలరీలు పెట్టడం బాధాకరమని చెప్పారు. కల్తీ మద్యంతో కిడ్నీ, కాలేయ సంబంధిత వ్యాధులు పెరిగిపోయాయని అన్నారు. లిక్కర్ స్కాం అనేది క్షమించరాని నేరమని చెప్పారు. ఏపీలో మెడికల్ కాలేజీల సంఖ్య పెరుగుతోందని తెలిపారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో ఇంకా కాలేజీలు, సీట్లు– పెరుగుతాయని చెప్పారు. విద్యార్థుల సమస్యలను ఎన్ఎంసీ దృష్టికి తీసుకెళ్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం జరుపుకుంటున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మొట్టమొదటిసారిగా నర్సులకు ఐదు విభాగాల్లో అవార్డులు ఇచ్చామని చెప్పారు. ప్రతీఏడాది 34 వేల మంది నర్సులు చదువుకుని బయటకు వస్తున్నారని తెలిపారు. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌తో ఎంఓయూ చేసుకుని 8 విదేశీ భాషలను నేర్పిస్తామని అన్నారు. పుట్టగొడుగుల్లా పుట్టు–కువస్తున్న 135 నర్సింగ్ కాలేజీలను గుర్తించామని తెలిపారు. న్యూరలాజికల్ సమస్యలు కూడా ఎక్కువగా వచ్చాయని చెప్పారు. 2024లో మాత్రమే 7800 న్యూరలాజికల్ కేసులు పెరిగాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## ఏపీలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ గెస్ట్ లెక్చరర్ల జీతాలు పెంపు

(మొదటి పేజీ తరువాయి)

దీంతో పాటు, నెలకు గరిష్టంగా పొందగల వేతనాన్ని రూ.27,000గా ప్రభుత్వం నిర్ధారించింది. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న 1,177 మంది గెస్ట్ లెక్చరర్ల కుటుంబాలకు ఆర్థికంగా చేయూతనివ్వనుంది.రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా లోకేశ్ ఈ విషయంపై ప్రత్యేకంగా దృష్టి సారించి, గెస్ట్ లెక్చరర్ల వేతనాల పెంపునకు చొరవ చూపినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. దీర్ఘకాలంగా ఉన్న గెస్ట్ లెక్చరర్ల అభ్యర్థన మేరకు ప్రభుత్వం ఈ సానుకూల నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వేతనాల పెంపుదల వారిలో నూతనోత్సాహాన్ని నింపుతుందని, విద్యా బోధన మరింత మెరుగుపడటానికి దోహదపడుతుందని అధికారులు భావిస్తున్నారు.

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సింఎం రేవంత్ భేటీ

### ఆర్టీ కమిషన్ల నియామకం..అందాల పోటీలపై వివరణ

హైదరాబాద్,**మే 12 (రిపబ్లిక్ న్యూస్):** గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. సోమవారం రాజ్ భవన్ లో గవర్నర్ ను కలిసిన ఆయన రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల గురించి వివరించారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అయినట్లు– తెలుస్తోంది.దీంతో పాటు– ఆర్టీఐ ఫైళ్ల క్లియరెన్స్ పై గవర్నర్ తో చర్చించిన సీఎం.. మిస్ వరల్డ్ 2025 వేడుకలకు ఆహ్వానించినట్లు– సమాచారం. దేశ సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల మధ్య హైదరాబాద్ లో మిస్ వరల్డ్ వేడుకలు జరుగుతున్న క్రమంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భేటీలో సీఎం రేవంత్ తో పాటు మంత్రి శ్రీధర్ బాబు కూడా పాల్గొన్నారు. ఇదిలా ఉండగా .. శనివారం సాయంత్రం గచ్చిబౌలీ స్టేడియంలో మిస్ వరల్డ్ 2025 72వ ఎడిషన్ అందాల పోటీల కోలాహలం మొదలయ్యింది. ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రం ఆథిత్యం వహిస్తుండగా.. మే 10 నుంచి 31 వరకు హైదరాబాద్ వేదికగా జరగనున్న ఈ వేడుకను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ పోటీల్లో 120 పైగా దేశాల అందగత్తెలు, ప్రతినిధులు పాల్గొన్నారు.



# నర్సుల సేవలు అనన్య సామాన్యం

గుంటూరు**మే 12 (రిపబ్లిక్ న్యూస్)**

వైద్యరంగంలో నర్సులు అందిస్తున్న సేవలు అనన్య సామాన్యమని డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ కొనియాడారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ స్ఫూర్తితో.. రోగులకు స్వస్థత కలిగేలా వృత్తికి గౌరవాన్ని తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. నిస్వార్థంగా వారు అందించే సేవలు వెలకట్టలేనివన్నారు. నర్సుల చేతి స్పర్శ కూడా రోగిలో మానసిక స్థయిర్యంతో పాటు సాంత్వన కలిగిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న స్టాఫ్ నర్సులతో ఆయన సమావేశం అయ్యారు. ఉత్తమ సేవలు అందించిన ఎనిమిది మందిని సత్కరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నిస్వార్థంగా నర్సులు అందించే సేవలు వెలకట్టలేనివని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. విధి నిర్వహణలో ఎంతోమంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరిచిపోరని ఆయన ప్రశంసించారు. విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరచిపోరు. మీరు పడే శ్రమ, కష్టం నాకు తెలుసు. కొవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వర్తించిన విధానం మరువలేం. ఇటీవల సింగపూర్‌లో నా కుమారుడు మార్క్ శంకర్ ప్రమాదానికి గురై ఆసుపత్రిలో ఉన్న సమయంలో అక్కడ నర్సులు



చేసిన సేవలు చూసినప్పుడు మరోసారి మీ కష్టం గుర్తుకువచ్చింది. మిమ్మల్ని కలసి మీరు అందించే సేవలు మరచిపోలేనివి అని చెప్పి కృతజ్ఞతలు చెప్పాలనుకున్నాను. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కలిసే అవకాశం రావడం ఆనందాన్నిచ్చింది. నా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఇదిలావుంటే అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. నర్సుల వృత్తికి గౌరవాన్ని, ఖ్యాతిని తెచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని పురస్కరించుకొని అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో నర్సుల కృషి, సేవ అమోఘమని కొనియాడారు. పేషంట్లను సొంత మనిషిలా చూసుకుంటూ.. అవసరమైన చికిత్సలో ఆసరాగా నిలుస్తున్న నర్సులు.. చిరునవ్వుతో, మానవత్వంతో సేవలందించే ప్రతి నర్సుకీ హృదయపూర్వక వందనాలు అని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## విద్యుత్ చార్జీలు పెంచం

అమరావతి,**మే 12 (రిపబ్లిక్ న్యూస్):**రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచలేదని, పెంచబోమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. కొందరు యాక్సిస్ గ్రూప్ ఫీల్డ్ ఎనర్జీ మీద దుష్ప్రచారం చేశారని, పదే పదే ప్రభుత్వం మీద బురద చల్లే పనులు చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ సీఎం వైఎస్ జగన్ తప్పులు శుభ్రం చేయటానికే తమకు –టైం సరిపోతుందని, విద్యుత్ శాఖను ఆయన దుర్వినియోగం చేశారన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాయలసీమ, ప్రకాశం జిల్లా ప్రాంతాల్లో రెనేబుల్ ఎనర్జీకి పెద్దపీట వేశాం అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పుకొచ్చారు.

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... 'విద్యుత్ చార్జీలు పెంచలేదు, పెంచబోము. కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబు నాయుడు కట్టు–బడి ఉన్నాం. యాక్సిస్ గ్రూప్ ఫీల్డ్ ఎనర్జీ మీద దుష్ప్రచారం చేశారు. పదే పదే ప్రభుత్వం మీద బురద చల్లే పనులు చేస్తున్నారు. వైఎస్ జగన్ తప్పులు శుభ్రం చేయటానికే మాకు టైం సరిపోతుంది. విద్యుత్ శాఖను జగన్ దుర్వినియోగం చేశారు. యాక్సిస్ ఎనర్జీకి 5.12 రూపాయలకు పీపీ చేశారు. మేం ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకుని 4.60 రూపాయలకు పీక్ అవర్స్ లో కూడా విద్యుత్ సరఫరా చేసేలా ఒప్పందం చేశాం. జగన్ ప్రభుత్వం విద్యుత్ శాఖను తమ ఆదాయ వనరుగా మార్చుకుంది. మేం ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నాం. రాయలసీమ, ప్రకాశం జిల్లా ప్రాంతాల్లో రెనేబుల్ ఎనర్జీకి పెద్దపీట వేశాం. రెనేబుల్ ఎనర్జీలో దేశంలో రాయలసీమ ప్రాంతం అనుకూలం. తప్పుచేసిన వారికి రెడ్ బుక్ వర్తిస్తుంది. అవసరం లేకుండా ఈ ప్రభుత్వం వారిని ఇబ్బంది పెట్టదు. గతంలో తప్పులు చేసి, అవసరం లేని పనులు చేశారో వారికే రెడ్ బుక్ వర్తిస్తుంది' అని హెచ్చరించారు.

# విద్య, వైద్యాభివృద్ధికి కృషి చేయండి

### డా. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ వీసీ కి సూచించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

### రాజధానిలో హెల్త్ యూనివర్శిటీ అనుసంధానంగా మెడికల్ కాలేజి, హాస్పిటల్ కు స్థలం కేటాయించాలని మంత్రికి విన్నవించిన వీసీ

**విజయవాడ,ప్రతినిధి మే 12 (రిపబ్లిక్ న్యూస్)**



రాష్ట్రంలో డా. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ కి సంబంధించి విద్య, వైద్యాభివృద్ధికి విశేష కృషి చేయాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డా. సత్య కుమార్ యాదవ్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డా. చంద్ర శేఖర్ కు సూచించారు. సోమవారం విజయవాడలోని మంత్రి ఛాంబరులో యూనివర్శిటీ వీసీ డా. చంద్ర శేఖర్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం మంత్రికి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. రాజధాని అమరావతిలో యూనివర్శిటీకి అను సంధానంగా మెడికల్ కాలేజి, హాస్పిటల్ ఏర్పాటుకు దాదాపు 40 ఎకరాలు స్థలం కేటాయించాలని మంత్రి ని కోరినట్లు వీసీ . డా. చంద్ర శేఖర్ తెలిపారు. ఈ విషయమై సీఎం చంద్ర బాబు నాయుడుకు విన్నవించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో మెడికల్ విద్యార్థులు, ప్రొఫెసర్లను ప్రోత్సహించి%ొ% యూనివర్శిటీ అభివృద్ధికి కృషి చేయాలని, అమరావతిలో స్థలం కేటాయింపు పై సీఎం చంద్ర బాబు నాయుడు దృష్టికి తాను కూడా తీసుకెళ్తానని మంత్రి డా. సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నట్లు వీసీ డా. చంద్ర శేఖర్ స్పష్టం చేశారు. అదేవిధంగా చీఫ్ ప్రిన్సిపల్ సెక్రటరి కృష్ణ బాబును మర్యాద పూర్వకంగా కలిసి డా. ఎన్టీ ఆర్ హెల్త్ యూనివర్శిటీకి సంబంధించిన అభివృద్ధిపై వెల్లడించినట్లు వీసీ డా. చంద్ర శేఖర్ వెల్లడించారు.

# శకునాల గ్రామంలో కబడ్డీ పోటీలు





**రిపబ్లిక్ న్యూస్ ఓర్వకల్ :** శకునాల గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి తిరుణాల మహోత్సవ సందర్భంగా కబడ్డీ పోటీలను నిర్వహించడం జరిగింది ఈ కబడ్డీ పోటీలను ఆదివారం నాడు ప్రారంభించిన గ్రీన్ కో ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులు సార్ గ్రీన్కో డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ నాయుడు మాజీ డిసిసి బి చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి మురళి రెడ్డి ఈ హరి గౌడు పోటీలను ప్రారంభించారు ఈ కబడ్డీ పోటీలకు 20 జట్టు లో పాల్గొన్నారు

# టైక్వాండో శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### మాజీ మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ ఎన్ శమంతకమణి

**కర్నూలు ప్రతినిధి మే 12 (రిపబ్లిక్ న్యూస్)**




కర్నూలు, నగరంలో ఉదయం కొండారెడ్డి బురుజు ఓపెన్ థియేటర్ కేఎంసి పార్క్ కాంప్లెక్స్ టైక్వాండో బెల్ట్ గ్రీటింగ్ పాల్గొన్న విద్యార్థులకు పరిచయం చేసుకొని బెల్టులు అందజేయడం ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.క్రీడల వలన విద్యార్థిని విద్యార్థులు లకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని "మాజీ మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ ఎన్ .శమంతకమణి నగరూరు సుబ్రహ్మణ్యం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు ఆమె మాట్లాడుతూ మదర్స్? డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది మహిళలు అన్ని రంగంలో రాణించాలని వేసవి టైక్వాండో శిక్షణ శిబిరాలలో విద్యార్థి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రోజు సాధన చేయడం వలన చురుకుగా ఉంటుందని విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయడం జరిగింది. ఆత్మ రక్షణ క్రీడ ఒలంపిక్ క్రీడ క్రీడల్లో 29 క్రీడల్లో ఈ క్రీడని ఉద్యోగ అవకాశాలు లభిస్తాయిని తెలియజేయడం జరిగింది పెద్ద మార్కెట్ కె ఎం సి పార్క్ గర్ల్స్ స్కూల్ పక్కన1 బ్రాంచ్ 2 బ్రాంచ్ కొండారెడ్డి బురుజు ఓపెన్ థియేటర్3 బ్రాంచ్ యుటెడ్ క్లబ్లో 4 బ్రాంచ్ వెంకటరమణ కాలనీలో కేఎంసి పార్కులో ఉచితంగా ఇస్తున్నారని నెల రోజు పాటు సాధన చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు కూడా అందజేస్తారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టైక్వాండో కర్నూలు జిల్లా అసోసియేషన్ కార్యదర్శి టి వెంకటేశ్వర్లు తేజ అజయ్ తిలక అఖిల్ సాయి కృష్ణ నందిని అశ్విని శ్రీ లలిత భార్గవ్ మల్లేష్ విశ్వాస రావు బ్లాక్ బెల్ట్ లు జూనియర్ శిక్షకులు పాల్గొనడం జరిగింది .సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్స్ 9849971256.

# ఏకపక్షంగా బదిలీల నిర్ణయం- యుటిఎఫ్

## ప్రాథమిక పాఠశాల విద్యా వ్యవస్థ నిర్వీర్యం - బదిలీలు పదోన్నతులపై స్పష్టత కరువు

### రాష్ట్ర సహాధ్యక్షుడు కే సురేష్ కుమార్ -డీఈవో ఆఫీసు ఎదుట యుటిఎఫ్ ధర్నా






**కర్నూల్ ప్రతినిధి మే 12 (రిపబ్లిక్ న్యూస్)**

ప్రాథమిక పాఠశాల విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా పాఠశాల విద్యాశాఖ తీసుకుంటున్న చర్యలు ఉన్నాయని యుటిఎఫ్ రాష్ట్ర సహా అధ్యక్షుడు కే సురేష్ కుమార్ అన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులపై స్పష్టత లేకుండా ఉందన్నారు. అందుకే త్వరలో ఉపాధ్యాయ సంఘాల కలుపుకొని ఉద్యమం చేపడతామని పేర్కొన్నారు. సోమవారం యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిఈవో కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా అధ్యక్షుడు యు ఆర్ ఏ రవికుమార్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో రాష్ట్ర సహాధ్యక్షుడు కే సురేష్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. నవీన్ పాటి లు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలనే అమలు చేస్తుందన్నారు. జీవో నెంబర్ 117 ను రద్దు చేస్తామనిహామీ ఇచ్చి ఇప్పటివరకు రద్దు చేయలేదు అన్నారురాష్ట్రంలో తొమ్మిది రకాల పాఠశాలలను తీసుకో వస్తున్నారన్నారు. నూతన విద్యా విధానం అమలు పేరుతో అనేక చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ చర్యల వల్ల పాఠశాలలు లేకుండా చేయడమే లక్ష్యమన్నారు. ప్రపంచ బ్యాంకు ఒప్పందంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యా వ్యవస్థను పూర్తిగా నాశనం చేసే విధంగా వివరిస్తుందన్నారు. ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి రోజుకొక ఉత్తర్వులను విడుదల చేస్తూ గందరగోళానికి గురి చేస్తున్నారన్నారు. ఇప్పుడు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్యను కుదిస్తుందన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులపై ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈనెల 15వ తేదీన విజయవాడలో జరిగే ధర్నాలో కూడా పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొనాలని వారు కోరారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునేందుకు ఉపాధ్యాయులు అందరూ సంసిద్ధం కావాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్కు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షుడు ఏమంత కుమార్ జిల్లా ఆర్థిక కార్యదర్శి యెహోషువ జిల్లా కార్యదర్శులు తిమ్మన్న, బాబు, చంద్రకళ, దుర్గాప్రసాద్, కౌలన్న, భాస్కర్ ఆడిట్ కన్వీనర్ శ్రీనివాసులు రాష్ట్ర కౌన్సిలర్ ఎల్లప్ప జిల్లా సీనియర్ నాయకులు జయరాజు హనుమంతు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# జీతాలు చెల్లించకుంటే హాస్పిటల్లో పరికరాలు తీసుకెళ్లండి

### ఏ ఏ హాస్పిటల్ యాజమాన్యం




**కర్నూలు ప్రతినిధి మే12(రిపబ్లిక్ న్యూస్)**

:కర్నూలు నగరం లోని కొత్తబస్టాండ్ సమీపం లో అజిత్ కుమార్ చౌదరి మరియు వంశీలత ఆధ్వర్యంలో 2024వ సంవత్సరం ప్రారంభించి హాస్పిటల్ కి సంబంధించిన సిబ్బందిని డాక్టర్స్ నర్సింగ్ స్టాఫ్ క్లీనింగ్ స్టాప్ కేర్ టేకర్ సెక్యూరిటీ మార్కెటింగ్ ఇలా దాదాపు 60 మంది దాకా సిబ్బందిని నియమించుకొని హాస్పిటల్ ను కొనసాగించారు వీరిలో కొందరికి మూడు నెలల వరకు మరికొందరికి ఐదు నెలల వరకు ఎప్పుడు పడితే అప్పుడు జీతాల తేలీదు దాటించి జీతాలు ఇచ్చి ఆ తరువాత ఇదిగో ఇప్పుడు అప్పుడు అంటూ కాలయాపన చేస్తూ సంవత్సర కాలం పాటు జీతాలు ఇవ్వకుండా చాకిరీ చేయించుకొని వచ్చిన లాభాలను ఇరువురు పంచుకొని హాస్పిటల్ లో పనిచేసే సిబ్బందికి మోసం చేశారని దీనికి సంబంధించి 2024 సంవత్సరం డిసెంబర్ నెలలో జీతాలు ఇవ్వడం లేదు అని కొందరు సిబ్బంది హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించి ఆత్మహత్యాయత్నాలకు పాల్పడగా స్థానిక నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో హాస్పిటల్ యాజమాన్యం అజిత్ కుమార్ చౌదరి మరియు వంశీలత పై కేసు నమోదు చేశారు నాడు వీరికి తన వద్ద ఉన్న పొలం తాలూకు ఆస్తిని విక్రయించి లేదా కుదువ పెట్టి వీరి జీతభత్యాలు తీరుస్తానని లేని పక్షంలో తన హాస్పిటల్ లో ఉన్న విలువైన యంత్రాలను మరియు పరికరాలను తానే స్వయంగా వారి జీతాల రూపంలో వాటిని ఇచ్చేందుకు సమ్మతిస్తున్నానని నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వకంగా రాసి ఇచ్చాడు కానీ ఇప్పటికీ ఆరు









నెలలు గడుస్తున్నా ఇంతవరకు తమకు రావలసిన లక్షలలో జీతాలను ఇవ్వకుండా అప్పుడు ఇప్పుడు అంటూ కాలయాపన చేస్తూ అదే మోసపూరిత ధోరణితో అజిత్ కుమార్ మరియు వంశీలత వ్యవహరిస్తున్నారని గత రెండు రోజుల క్రితం అందులో పని చేసేనా ఒక ఉద్యోగి తనకు రావలసిన జీతానికి అందులో ఉన్న స్కానింగ్ మిషన్ ను తీసుకుని వెళ్లాడని దానికి సంబంధం లేని 11 మంది అందులో ముగ్గురు డాక్టర్లు మరియు నర్సింగ్ స్టాఫ్ పేర్లను జతచేసి తమపై తప్పుడు ఫిర్యాదులు చేసి అవమానపరిచారని సోమవారం ఏ ఏ హాస్పిటల్ నందు డాక్టర్లు మరియు నర్సింగ్ స్టాఫ్ మరియు టెక్నీషియన్లు నిరసన కార్యక్రమం చేపట్టి హాస్పిటల్ లో తాళాలు వేస్తామని నిరసనలు తెలియజేశారు అంతేకాక అందులో పని చేసే కొందరు దళిత ఉద్యోగులను జీతాలు ఇవ్వమని ప్రాధేయపడ్డ వారిని కించపరిచే విధంగా అవమానపరిచే విధంగా తన కారు వద్దకు వస్తే కారును ముట్టుకోవద్దు నీవెంత నీ బతుకెంత నా కారు టైరు విలువ అంత కాదు నీ బతుకు ఇచ్చేది లేదు ఎక్కడైనా వెళ్ళిచ్చావు అంటూ అవమానపరిచే విధంగా వ్యవహరించి దుర్భాషలాడాడని ఉద్యోగులు తెలియజేశారు తమకు రావలసిన లక్షలలో జీతాన్ని ఉద్దేశపూర్వకంగా ఇవ్వకూడదు అని దృఢ నిశ్చయంతో వ్యవహరిస్తున్న ఇతనిపై క్రిమినల్ మరియు చీటింగ్ కేసులు నమోదు చేసి తమకు రావలసిన జీతభత్యాలను తన హాస్పిటల్ లో ఉన్న పరికరాలను మరియు యంత్రాలను తాను రాసి ఇచ్చిన విధంగానే వాటి విలువను బట్టి మాకు అప్పగించాలి అని మీడియా ముందు సిబ్బంది పేర్కొన్నారు

# దొంగతనం కేసులో ముద్దాయి అరెస్టు

## మరియు బంగారు ఆభరణాలు స్వాదినము

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 12)**

కర్నూలు మండలము, %=%.కొంతలపాడు గ్రామం నందు 07.05.2025 వ తేదీన ఫిర్యాది కురువ శ్రీనివాసుల తన ఇంటికి ఉదయం 11.00 గంటల సమయములో తాళము వేసుకొని తన పిన్ని ఊరు అయిన ముచ్చోనిపల్లె గ్రామములో దేవర వున్నందున అక్కడికి వెళ్ళి తిరిగి మధ్యాహ్న%శీ% 1:30 గంటలకు ఇంటికి వచ్చి చూడగా, ఇంటి తలుపులు తెరవబడి ఉన్నవని, తాను ఇంట్లోకి వెళ్ళి చూడగా, ఇంట్లోని బీరువా తాళం పగలగొట్టబడి, బీరువా తెరవబడి ఉన్నది. బీరువలోని బట్టలు చిందర వందరగా పడి ఉన్నాయి. ఇంటిలో బీరువలో 13 తులాల బంగారు ఆభరణములు కనబడలేదు. పోయిన మొత్తము ఆభరణముల విలువ సుమారు రూ.7,86,500/- ఉంటుందని, ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసినారని కర్నూలు తాలూకా పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేయడమైనది.

ఎంతో చాకచక్యంగా కర్నూల్ తాలూకా సిఐ %వీ%. శ్రీధర్ దొంగతనం చేసిన షేక్ అబ్దుల్ కలాం ఏ మచ్చ,




వయస్సు 24 సం.,లు, తండ్రి: షేక్ మస్తాన్, వ్యక్తిని 12.05.2025 వ తేదీ ఉదయం 08.30 గంటల సమయములో మునగల పాడు గ్రామం తిప్పమ్మ కొట్టం వద్ద పట్టుకోవడం అతని వద్ద నుండి 13 తులాల బంగారం6 తులాల వెండి పట్టీలు మొత్తం విలువ రూ.7,50,000/- సదరు వ్యక్తి నుంచి పట్టుకోవడం జరిగిందిఅరెస్టు చేసిన పోలీస్ అధికారులనుమరియు సిబ్బందిని కర్నూలు తాలూకా PS CI. M. శ్రీధర్, %S.I N%. రామాంజనేయులు, మరియు సిబ్బందిని %ఇబ్రా% బాబు ప్రసాద్



అభినందిచడమైనది.

పై కేసులో ముద్దాయి గురించి గూడూరు ప్రజలు ఇచ్చిన విలువైన సమాచారం మేరకు పోలీసు వారు ముద్దాయి గురించి ఆచూకీ లాగి పై సమయం నందు అరెస్టు చేయడం జరిగింది. ఈ విషయముగా ప్రజలు ఇచ్చిన సమాచారం మేరకు ముద్దాయిని తక్కువ సమయంలోనే అరెస్టు చేయడం లో ప్రజల సహకారం చాలా ఉపయోగపడిందని, ఇక ముందు కూడ ప్రజల సహకారం ఇలాగే ఉండాలని %ఇబ్రా% బాబు ప్రసాద్ కోరుతూ అభినందించారు.

# విచారణ జరిపి చట్టపరిధిలో న్యాయం చేస్తాం

### పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 84 ఫిర్యాదులు

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ

### జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా





**నంద్యాల క్రైం, మే 12, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంనకు వచ్చి ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలి. నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888
మంగళవారం 13 మే 2025

# మంచినీళ్లు వీధి లైట్లు రవాణా సౌకర్యం కల్పించాలి

## సిపిఐ కలెక్టర్ వినతి



**కర్నూలు ప్రతినిధి మే 12(రిపబ్లిక్ న్యూస్)**
సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో ఈరోజు స్పందన కార్యక్రమంలో ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ నవ్య వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఇచ్చిన వారిలో సిపిఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి నగర సహాయ కార్యదర్శి ,%ఽ% మహేష్ నగర కార్యవర్గ సభ్యులు బీసన్న ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు నగర నాయకులు కుమార్ రాజా పార్టీ కార్యకర్తలు
కలెక్టర్ కలిసిన వారిలో ఉన్నారు పి.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ టిడ్కో గృహాలు నిర్మాణం చేపట్టి దాదాపు పది సంవత్సరాలు కావస్తున్న ఇప్పటిదాకా గృహాలు పూర్తికాక లబ్ధిదారులు ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారే తప్ప సొంత ఇంటికల నెరవేరలేదు దీనికి తోడు టిట్కో గృహాల లబ్దాలను బ్యాంకు అధికారులు నెలవారీ కంతులు చెల్లించాలని లబ్ధిదారుల వెంట పడుతున్నారు అరకొర వసతులతో దాదాపు 200 నుంచి 300 కుటుంబాలు చేరినప్పటికీ వారికి కనీసం మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలం అయినారు తమరు తక్షణమే టిట్కో సీఓ గారితోటి మున్సిపల్ అధికారులతోటి మాట్లాడి మంచినీటి సమస్యను పరిష్కరించాలని వీధిలైట్ల సమస్యను పరిష్కరించాలని టిడ్కో గృహాల సముదాయంలో ముళ్ళపోదలు పెరిగి విష సర్పాలు తిరుగుతున్నాయని పేద ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బ్రతుకుతున్నారని తక్షణమే ముండ్ల పొదలను తొలగించాలని వారానికి రెండు రోజులు వచ్చే మంచినీటిని ప్రతిరోజు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని అది కూడా మున్సిపల్ వాటర్ సప్లై చేయాలని వీధిలైట్లు సమస్యను తక్షణమే పరిష్కరించాలని రవాణా సౌకర్యం లేక పిల్లల చదువులు మానిపిస్తున్నారని ఆర్టీసీ ఎండి మాట్లాడి ప్రతి రోజు ఉదయం సాయంత్రం బస్సు సౌకర్యం కల్పించాలని టిడుకో గృహాల దగ్గర నుండి కర్నూలు నగరంలో కి రావడానికి100 పోవడానికి 100 ఆటోల చార్జీలకు పెట్టలేక పేదలు ఇబ్బంది పడుతున్నారని కావున తక్షణమే రవాణా సౌకర్యం కూడా కల్పించాలని కలెక్టర్ కు తెలియజేశారు.

# నారా లోకేష్ ను విమర్శించే స్థాయి వైసీపీ నాయకులకు లేదు

## టిడిపి అధ్యక్షులు తిక్కారెడ్డి వెల్లడి




**కర్నూలు, ప్రతినిధి మే 12(రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి ఇటీవల తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పైన రెడ్ బుక్,గురించి చేసిన వాక్యాలను తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు పాలకుర్తి తిక్క రెడ్డి తప్పు పట్టారు ఈ విషయమే వారు ఈరోజు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో పత్రికల వారితో మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీకి 152 స్థానాలు ఇచ్చి ప్రజలుఅధికారాన్ని అప్పగిస్తే రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి సాధించినటువంటి ప్రజాస్వామ్యం అవినీతి, అహింసయిత ,పాలన సాక్షాత్తు అసెంబ్లీలోనే బూతులు మాట్లాడే కొత్త సాంప్రదాయానికి తెర తీశారు ,అన్న విషయాన్ని విస్మరించవద్దని గుర్తు చేశారు ఆనాడు మీరు అమలు చేసిన రాజారెడ్డి రాజ్యాంగంలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఎన్నో కష్టాలు ఎదుర్కొని దిక్కుతోచని స్థితిలో ఉన్నటువంటి రాష్ట్ర ప్రజల పరిస్థితులను స్వయంగా తెలుసుకొని వారికి ధైర్యాన్ని , ఇవ్వాలన్న, ఉద్దేశంతో,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జనవరి 27, 2023న ఇవగలం పేరుతో రాష్ట్రంలోని యువకులను రైతులను ప్రజానీకానికి భరోసా కల్పించే నిమిత్తం పాదయాత్ర కొనసాగించాలని వైసీపీ పాలనలో కొంతమంది అధికారులు అధికార పార్టీ నాయకుల మెప్పుకోసం వారు ఇష్టం వచ్చినట్లు ప్రజలను చట్టాన్ని ధిక్కరించి ప్రవర్తించారని అలాంటి వారి యొక్క వివరాలను మాత్రమే సేకరించి ప్రజాకంటకులుగా వారిని అధికారుల లిస్టు రికార్డు చేసుకున్నారని అది రెడ్,బుక్ అంటూ మీరు గగ్గోలు చేయాల్సిన అవసరం లేదని రెడ్,బుక్ అంటే మీకెందుకు అంత భయం తప్పు చేసిన అధికారులు ఎప్పటికైనా దోషులుగా నిలుస్తారని గతంలో కూడా వైఎస్ అధికారులు ఉండగా తప్పుడు పనులు చేసిన వారు జైలుకెళ్ళి వచ్చారని జగన్ హయాంలో పనిచేసిన వారు కూడా ఈ రోజు కోర్టుల చుట్టూ ప్రదర్శనలు చేస్తున్నారని అలాంటి వారి విషయంలో చట్టం తన పని తాను చేసుకొని ముందుకు వెళు తుంది కానీ కూటమి ప్రభుత్వంలో ఎలాంటి కచ్చ సాధింపులకు తావు లేదని గుర్తు చేశారు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కర్నూలు జిల్లా ముఖ్యంగా రాయలసీమ ప్రాంతం అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని ఎల్ ఎల్ సి ,పనులకు నిధులు కేటాయించి రైతులకు నిరంతరము, పాటుపడుతున్నారని గత వైసిపి ప్రభుత్వం హయాంలో ఇరిగేషన్ ,కువాడిన మోటార్లకు సంబంధించిన కనీసం కరెంట్ బిల్లులు కూడా చెల్లించలేదని అలాంటివారు నేడు విమర్శలు చేయడం భావ్యం కాదని జగన్ పానాలను రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మొత్తం నాశనమైపోయిందిఅని, కూటమి ప్రభుత్వం వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పోలవరం అమరావతి పునాది,వంటి వాటిని ప్రాధాన్యత క్రమంలో పెట్టారని మీరు 3రాజధానులు అంటూ ప్రజలకు రాజధాని లేకుండా చేసారని కూటమి ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో ఎప్పటికి సామాజిక పింఛనుల పెంపు, దీపం 2 ,అన్న క్యాంటీన్లు డీఎస్సీ నోటిఫికేషన్ వంటి వాటిని ఆచరణలోకి తీసుకొని త్వరలోనే అమలు చేస్తామని మీప్రభుత్వం లాప్రజలను ఎక్కడ ఇబ్బందులు పాలు చేయలేదని ఇకనైనా వైయస్సార్సీపి నాయకులు లోకేష్ పై అనవసరమైన వాక్యాలు చేయడం మానుకోవాలని వారికి లోగోస్ ని విమర్శించే స్థాయి లేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరుతున్నాం కార్యక్రమంలో పార్టీ నాయకులు పవై నాగేశ్వరావు యాదవ్ ,ముత్యాల తిరుపాలు, పి మనోహర్ చౌదరి, హనుమంతరావు చౌదరి,రాజుయాదవ్, సత్రం రామకృష్ణుడు ,జేమ్స్ ,అఖిల్ ,బజారన్న తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ ను పరామర్శ



**మంత్రాలయం మే12(రిపబ్లక్ న్యూస్):-** మంత్రాలయం మండలం వగరూరు తిమ్మాపురం గ్రామ మాజీ సర్పంచ్ నారాయణ గతకొద్ది రోజులుగా పక్షపాతంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ఆదివారం రోజున నారాయణను పరామర్శించి,ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం అదే గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు లక్ష్మీకాంత రెడ్డి ఇంటి యందు నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతములో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ బీమారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## దళిత యువకులు మృతికి కారణమైన ఆర్యవైశ్య సేవా సమితి యజమాన్యం పై చర్యలు తీసుకోవాలి




**మంత్రాలయం మే12(రిపబ్లక్ న్యూస్):-** కౌతాళం మండలం ఉరుకుంద గ్రామంలో ఐదు రోజుల క్రితం ఆర్యవైశ్య సేవా సమితి కళ్యాణ మండపంలో పనిచేస్తూ విద్యుత్ ప్రమాదంలో సునీల్ కుమార్,మహేంద్ర గారు మృతి చెందారు విద్యుత్ వైర్లు కిందకి వేలాడుతున్న నిర్లక్ష్యంగా ఉంటూ ప్రమాదానికి కారణమైన ఆర్యవైశ్య సేవా సమితి కళ్యాణ మండపం యజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుల కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సేవా సమితి కళ్యాణ మండపంలో ఆందోళన నిర్వహించారు విషయం తెలుసుకున్న కౌతాళం సీఐ అశోక్ కుమార్ గారు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళన విరమించేందుకు ప్రయత్నాలు చేశారు బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేంత వరకు ఆందోళన విరమించేది లేదని ఎమ్మార్పీఎస్ నాయకులు చెప్పారు సిఐ అశోక్ కుమార్ గారు మాట్లాడుతూ ఈ కేసు విషయంలో పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులు పైన చట్టపరమైన చర్యలు తీసుకుని మృతుల కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా చూస్తామని సిఐ గారు హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దుర్గప్ప గారు, నాగరాజు గారు,రాజబాబు గారు, గ్రామ సర్పంచ్ సురేంద్ర గారు,కౌతళం మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఆనంద్ గారు,T.రవి,ఏరిగేరి వీరేష్,ప్రకాష్,నరసింహులు,తెలుగు జయప్ప,తలారి సురేద్ర,సునీల్,K.దానియేలు,జాన్, ఆదాము,A.జయప్ప, చక్రవర్తి,ఇషాక్ మరియు యస్సి కాలనీ మహిళలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# తుర్క కాశ కులాన్ని ప్రభుత్వం గుర్తించాలి

### - జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్





**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 12( రిపబ్లిక్ న్యూస్ )**
జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం లోని హుస్సేన్ నగర్ గ్రామ తుర్క కాశ కుల సంఘ గ్రామ శాఖ నాయకుల సమావేశంలో సంఘం జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కులానికి గుర్తింపు ఉందని, కానీ మా తుర్క కాశ కులానికి గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ కులాన్ని గుర్తించి, సరైన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. మా కులస్తులు పొద్దున లేసి మేము, మా ఆడవాళ్లు కంకర రాళ్లు కొడుతూ కష్టపడుతూ, అత్యంత దయనందన స్థితిలో బతుకు వెళ్లదీస్తూన్నామని, మా కష్టాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి, మాకు ప్రభుత్వం ద్వారా సహాయం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుర్క కాశ కుల సంఘం మల్లాపూర్ మండల శాఖ అధ్యక్షుడు షేక్ మౌలానా, ఉపాధ్యక్షుడు సయ్యద్ సదుల్లా, ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్, కోశాధికారి షేక్ బడే సాహెబ్, హుస్సేన్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుకు షేక్ చిన్న కరీం., ఉపాధ్యక్షుడు షేక్ మౌలానా, సలహాదారుడు షేర్ ఇస్మాయిల్. కార్యదర్శి సయ్యద్ సాదుల్లా, ప్రధాన కార్యదర్శి షేక్ సాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఏఎంసీ చైర్మన్

### - ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

### - ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక- జితేందర్ రెడ్డి





**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 12 ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం లోని కొత్తపేట, గుల్లకోట, పాతగుడూర్, రాజారాంపల్లి గోడిశెలపేట గ్రామాలలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉమ్మడి వెల్గటూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక –జితేందర్ రెడ్డి సందర్శించారు, ఈ సందర్భంగా చైర్మన్ గుండాటి గోపిక మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని, ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే మిల్లులకు తరలించాలని కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సూచించారు. అకాల వర్షాలు సంభవిస్తున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని, త్వరితగతిన పూర్తిస్థాయిలో కొనుగోలు జరిగేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను, కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, డైరెక్టర్, బీసీ సంక్షేమ సంఘం ఎండపల్లి మండల అధ్యక్షుడు పోలోజు శ్రీనివాస్, డైరెక్టర్ లు ద్యావ మహిపాల్ రెడ్డి, మాచర్ల సంజీవ్, సత్యనారాయణ, శ్రావణ్, ఆయా గ్రామాల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు నిర్వాహకులు , తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ నర్సుల దినోత్సవ కార్యక్రమం






**కర్నూలు, ప్రతినిధి మే 12(రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి హాల్ నందు అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారనీ మరియు వైద్యరంగంలో కీలకమైన నర్సు వృత్తికి గౌరవాన్ని, హుందాతనాన్ని తీసుకొచ్చిన “ఫ్లోరెన్స్ నైటింగేల్ ” పుట్టినరోజు సందర్భంగా ఈ అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా జరుపుకుంటారు అని అన్నారు.ఆసుపత్రి నందు డాక్టర్స్?తోపాటు నర్సులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివనీ అన్నారు . అనంతరం ” ఫ్లోరెన్స్ నైటింగేల్ “విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కోడుమూరు శాసన సభ సభ్యులు శ్రీ బొగ్గుల దస్తగిరి గారు మాట్లాడుతూ:%–% ఆసుపత్రి నందు సేవ చేస్తున్న నర్సులు నిజంగానే సేవామూర్తులు.. ఆసుపత్రి నందు పేషెంట్లు చికిత్స చేయండి అని చేరిన నాటి నుంచి కోలుకొని తిరిగి వెళ్ళేవరకు వెన్నంటే ఉండి వారు సేవలు చేస్తారు. అనుక్షణం నర్స్, సిస్టర్ అంటూ పిలిచినా విసుగు చెందకుండ వస్తారు అని అన్నారు.డాక్టర్లకు, ఇటు రోగులకు అనునిత్యం అందుబాటులో ఉంటూ స్వీయ రక్షణతోపాటు%ఔ% బాధితులను కూడా రక్షించేందుకు పాటుపడుతున్నారు. ఇంతటి సేవ చేస్తూ ఉద్యోగంలో ఎదురయ్యే ఒత్తిళ్లను ఎదుర్కోంటూ.. వ్యక్తిగత జీవితానికి, కుటుంబానికి దూరంగా ఉంటూ ఈ కష్ట కాలంలో సేవలు అందిస్తున్న ప్రతి ఒక్క నర్సుకు మనస్పూర్తిగా ధన్యవాదలు తెలిపారు.ఈ కార్యక్రమానికి డిప్యూటీ సూపరింటెండెంట్, డా.శ్రీరాములు, నర్సింగ్ సూపరింటెండెంట్, సావిత్రిబాయి, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రే2, విమలమ్మ, ఏపీ ఎన్జీవో ప్రెసిడెంట్, సి హెచ్. వెంగల్ రెడ్డి, నర్సింగ్ సిబ్బంది తదితరులు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సు దేవోభవ

## అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు

### డాక్టర్ చింతా ప్రభాకర్ రెడ్డి




**కర్నూలు ప్రతినిధి మే 12 (రపబ్లిక్ న్యూస్)**
కర్నూలు, మనకు ఏదైనా యాక్సిడెంట్ జరిగిన కానీ లేక పెరాలిసిస్ లాంటివి వచ్చి ఐసిఐ లో చేరిన కానీ అక్కడ మన వాళ్ళు ఎవరూ ఉండరు.. కానీ మనకు అత్యంత ఆప్తులుగా మనకు సమయానికి కావలసిన అన్ని సేవలు చేసేది అక్కడ ఉన్న నర్సులే.మనకు ఐసీయూలో స్పృహ ఉంటుంది కానీ అన్ని పరికరాలు తగిలించి ఉంటారు.. మనకేం కావాలో మనకు తెలియదు.. ఒకవేళ తెలిసినా కానీ మనం చెప్పలేము.. ఎందుకంటే వెంటిలేటర్ మీద ఉండొచ్చు.. మనకిచ్చే మందులు మనకిచ్చే నీరు, పానియాలు, భోజనం అన్నీ కూడా మనకు చిన్నప్పుడు మన తల్లి తినిపించినట్లు తినిపిస్తూ కంటికి రెప్పలా చూసుకుంటారు.రోజులను స్వస్థత చేకూర్చడంలో డాక్టర్ల పాత్ర ఎంత ఉందో అంతే పాత్ర నర్స్ లకు కూడా ఉంటుంది%ఔ% వాళ్లు ఎక్కువ బాధ్యతతో పని చేస్తారు వాళ్ళు పని చేసే సమయంలో మీ యొక్క సేవలో మమేకమైపోతారు%ఔ% మనకు ఎంత డబ్బు ఉన్నా ఎంత ఆస్తి ఉన్నా మనం ఎంత రిచ్ గా ఉన్న కానీ మనము ఆసుపత్రి బెడ్ లో పడినప్పుడు మనలను కంటికి రెప్పలా చూసుకోవాలంటే అది ఒక నర్సుకే సాధ్యం ఇంకెవరికి కాదు.వాళ్ల జీవితాలు పూలపాన్పు కాదు.. వాళ్లు అర కొర జీతాలతోనే జీవితాలను నెట్టుకొస్తూ ఉంటారు.. ఒక 20 సంవత్సరాల నుంచి వాళ్లకు ఎక్కడ కూడా రెగ్యులర్ అపాయింట్మెంట్స్ అంటూ లేవు అన్ని కాంట్రాక్టు పోస్టులే.. ఇక కార్పొరేట్ ఆసుపత్రులలో అయితే ఎక్కువ సమయం పని చేయాలి తక్కువ జీతం ఇస్తారు.అయినా జీతంతో పని లేకుండా వాళ్ళు ఎంతో సంతృప్తిగా ప్రజలకు సేవలు అందిస్తూ ఉంటారు.ఈ ప్రపంచంలో అండర్ రేటెడ్ గా ఉండి దోపిడీకి గురయ్యే వారు ఎవరన్నా ఉండారంటే వాళ్ళు నర్సులే%ఔ% అధ్యాపక సిబ్బందికి మరియు వైద్య సిబ్బందికి ఎంత ఇచ్చినా కానీ తక్కువే.. అధ్యాపకులు ఒక జాతీయ సంపదగా విద్యాబుద్ధులు పిల్లలకు నేర్పించి మంచి సిటిజన్స్ గా చేస్తారు.. అటువంటి సిటిజన్స్ ఆరోగ్యాన్ని ప్రసాదించే వైద్య సిబ్బంది కూడా ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంటారు.ఈ నర్సస్ డే రోజు మా గుండె ఊపిరితిత్తుల శస్త్ర చికిత్స విభాగంలో నర్సెస్ డే ను ఈరోజు జరుపుకోవడం జరిగింది.. ప్రతినిత్యం బైపాస్ చేసిన రోగుల ఆరోగ్యం కోసం తపించే నర్స్ ల మధ్య మేము అంతర్జాతీయ నర్సింగ్ డేని జరుపుకోవడం సంతోషాన్ని ఇచ్చింది.. మా గుండె ఊపిరితిత్తుల చికిత్స విభాగంలోని నర్సింగ్ సిబ్బంది మరియు డాక్టర్లు అంతేకాకుండా ప్రభుత్వ సర్వజన వైద్యశాల నర్సింగ్ సూపర్నెంట్ సావిత్రిబాయి, విమలా దేవి, పద్మమ్మ మరియు మిగతా నర్సింగ్ సిబ్బంది ఇందులో పాల్గొన్నారు.

# అమ్మను మించిన దైవం లేదు

## గోకవరంలో మాతృ దినోత్సవం ఘనంగా నిర్వహించిన టిడిపి యువనేత సిద్ధ పవన్ కుమార్

**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 12 రిపబ్లిక్ న్యూస్**
జగ్గంపేట నియోజకవర్గం గోకవరంలో టిడిపి యువనేత సిద్ధ పవన్ కుమార్ ఆధ్వర్యంలో బత్తుల సూర్యనారాయణ మెమోరియల్ ట్రస్ట్ బత్తుల సత్తిబాబు అనాథాశ్రమంలో మాతృ దినోత్సవం సందర్భంగా జగ్గంపేట శాసనసభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ గారి స్ఫూర్తితో మాతృ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనాథాశ్రమంలో వారందరికీ భోజనం ప్యాకెట్స్, రొట్టెలు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ మా పితృ సమానులు గురువుదైవం జ్యోతుల నెహ్రూ చేస్తున్న సేవా కార్యక్రమాలు పూర్తిగా తీసుకుని అమ్మను మించిన దైవం లేదని మాతృ దినోత్సవ సందర్భంగా ఈ సేవా కార్యక్రమం





చేస్తున్నామని అన్నారు. మానవసేవే మాధవసేవ అనే స్ఫూర్తితో పేదవారికి ఆసరా లేనివారికి మనకు తోచినంత సేవ చేయాలి ప్రతి ఒక్కరు అన్న నెహ్రూ గారి మాటను స్ఫూర్తితో తీసుకుని ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాం అందులో భాగంగా మా తల్లి సిద్ధ నాగమణి జ్ఞాపకార్థం ఈరోజు గోకవరం మండలంలో ఆసరా లేని వృద్ధాప్యంలో ఆ తల్లులు జీవితం అంతా ధారపోసి పిల్లలు భవిష్యత్తు బ్రతుకు కోసం అహర్నిశలు కష్టపడిన ఆ మాతృమూర్తులకు శిరసాభివందనాలు తెలియజేసుకుంటూ మనస్ఫూర్తిగా మాతృమూర్తి దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకుంటూ వారికి ఈరోజు ఆహారము పళ్ళు పాలు రొట్టెలు పంపిణీ చేశామన్నారు.

# ప్రాంతీయ పార్టీల నిర్మాణంలో టీడీపీయే అగ్రగామీ

**క్రమశిక్షణ గల కార్యకర్తల పార్టీ టీడీపీయే.**
**-బడుగు బలహీన వర్గాల పార్టీ టీడీపీ.**
**-సిద్ధాంతం, క్రమశిక్షణ లేని పార్టీ వైసీపీ.**
**-ఆనాడే క్రమశిక్షణ గల పార్టీ సైనికులను దివంగత ఎన్ టీ ఆర్ తయారు చేసేవారు.**
**-మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల**
దేశంలోని ప్రాంతీయ పార్టీలలో క్రమశిక్షణ కార్యకర్తలు, అధిక సభ్యత్వం ఉన్న నిర్మాణం గల పార్టీ ఒక్క తెలుగుదేశం పార్టీ యేనని, మన రాష్ట్రం సిద్ధాంతం, క్రమశిక్షణ లేని పార్టీ వైసీపీ అని, జాతీయ పార్టీలలో క్రమశిక్షణ ఉన్న పార్టీ బీజేపీ అని, జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు క్రమశిక్షణ కనుచూపుమేరా కనపడదని సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు.
సోమవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని బైరెడ్డి స్వగృహంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రపంచ వ్యాప్తంగా



తెలుగు ప్రజల ఖ్యాతిని పెంచారని, హైదరాబాద్ నగరంలోని గండిపేట లో ఎన్ టీ ఆర్ టీడీపీ ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేసి నిరంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలకు పార్టీ నిర్మాణంపై శిక్షణ ఇప్పించేవారని, మీడియాతో, అధికారులతో నాయకులు, కార్యకర్తలు ఎలా మెలగాలన్న వాటిపై కూడా ఎన్ టీ ఆర్, చంద్రబాబులు ప్రత్యేక శిక్షణ ఇప్పించేవారని బైరెడ్డి గుర్తు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ నాయకులు, కార్యకర్తలను క్రమశిక్షణ గల సైనికులుగా తీర్చిదిదారని, అందువల్లే ఎన్నో వడుదుడుకులు ఎదురైనా 43 ఏళ్లుగా తెలుగుదేశం నిలబడి ప్రజలకు, దేశానికి సేవలందిస్తుందన్నారు.
గత వైసీపీ ఇదేళ్ళ పాలనలో టీడీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు, అక్రమ కేసులు పెట్టినా భయపడకుండా నిలబడి ఏడాది క్రితం జరిగిన సాధారణ ఎన్నికల్లో టీడీపీ అధికారం వచ్చేందుకు సైనికుల్లా టీడీపీ కార్యకర్తలు పనిచేశారని బైరెడ్డి రాజశేఖరరెడ్డి గుర్తు చేశారు. పార్టీ సభత్వ నమోదు చేయడంలో ప్రతి కార్యకర్త చురుకుగా పనిచేశారని, కోటి సభత్వంకు పైగా చేసి టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆదర్శంగా నిలిచారని, అదే స్ఫూర్తితో వార్డు, బూతు, గ్రామ, మండల, జిల్లా టీడీపీ కమిటీల ఏర్పాటుకు సహకరించాలని,, బాధ్యతగా పనిచేసే వారికీ పదవులు ఇవ్వాలని టీడీపీ అధిష్టానంను కోరుతున్నానని బైరెడ్డి అన్నారు.
నందికొట్కూరు, మిడ్తూరు, పగిడ్యాల, జూపాడుబంగ్లా, పాములపాడు, కొత్తపల్లి మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బైరెడ్డి అభిమానులు ఈ సమావేశంకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ మహేష్ నాయుడు, మాజీ జడ్ పి టీ సి తరిగోపుల నాగేశ్వరావు, బి ఎస్ ఎన్ ఎల్ ( టెలికామ్ సంస్థ ) సలహా కమిటీ సభ్యులు కురువ రమేష్, శ్రీనివాసనాయుడు, భగీరథరెడ్డి, ముచ్చుమర్రి మురళీధర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, కౌన్సిలర్ ఛాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి విడదల రజినిపై పోలీసుల దౌర్జన్యం.

## ఖండించిన వైఎస్ఆర్సీపీ స్టేట్ మహిళా జోనల్ ప్రెసిడెంట్ గాజుల శ్వేతా రెడ్డి, స్టేట్ మహిళా కార్యదర్శి నాగవేణి రెడ్డి ,కర్నూలు జిల్లా మహిళా అధ్యక్షురాలు శశికళ , స్టేట్ మహిళా నాయకురాలు భారతి , టౌన్ అధ్యక్షురాలు మంగమ్మ , 4వార్డు కార్పొరేటర్ ఫారిన్

**కర్నూలు, ప్రతినిధి మే 12(రిపబ్లిక్ న్యూస్)**
మాజీమంత్రి విడదల రజని పట్ల నిన్న చిలకలూరిపేట రూరల్ సీఐ సుబ్బానాయుడు వ్యవహరించిన తీరును రాష్ట్రం,దేశం మొత్తం చూసింది.ఓ కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లిన మాజీ మంత్రి విడదల రజిని పై పోలీసులు దౌర్జన్యంకు పాల్పడ్డారు. రాష్ట్రంలో మహిళల పట్ల పోలీసులు అత్యంత అమానవీయంగా వ్యవహరిస్తున్నారు.పలు సందర్భాల్లో ఇది రుజువైంది కూడా.మహిళలపై దాడులు,దౌర్జన్యాలు, అత్యాచారాలను అడ్డుకునే పని మానేసి,అధికార పార్టీకి కొమ్ముకాసే పనిలో కొందరు పోలీసు అధికారులున్నారు.మా పార్టీ నాయకురాలు విడదల రజని విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరుని వైయస్సార్సీపీ తీవ్రంగా ఖండిస్తోంది.వైస్సార్సీపీ



నేతలను అక్రమంగా అరెస్ట్ చేసి తీసుకెళ్తుంటే చూస్తూ ఊరుకోవాలా? అరెస్టుకి గల కారణాలను అడగడం కూడా నేరమా? పోలీసులను ప్రశ్నిస్తే మహిళ అని కూడా చూడకుండా దాడి చేస్తారా? చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే రౌడీల్లా వ్యవహరించడం చూస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఏ స్థాయిలో దిగజారిపోయాయనే దానికి ఈ ఘటనే ఉదాహరణ. సీఐ సుబ్బారాయుడుని వైయస్సార్సీపీ నాయకుల మీద ఈ విధంగా కక్షసాధింపులకు పాల్పడేందుకే టీడీపీ ఎమ్మెల్యే నియమించుకున్నారు. మాజీ మంత్రి విడుదల రజిని పట్ల చిలుకలూరిపేట రూరల్ సీఐ సుబ్బనాయుడు సభ్యతా, సంస్కారాలను మరిచిపోయి కీచకుడిలా వ్యవహరించారు.తప్పులను సోషల్ మీడియాలో ప్రశ్నించిన వారికి రెడ్ బుక్ రాజ్యాంగంలో రక్షణ లేకుండా పోయింది. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు గాలికి ఎగిరిపోయాయని, చంద్రబాబు మోసం చేస్తున్న తీరును సామాజిక మాధ్యమాల ద్వారా నిలదీస్తున్న వారిని వ్యక్తిగతంగా హింసించేందుకు తెగబడ్డారని తీవ్రంగా మండి పడ్డారు.

# భక్తులను అలరించిన భక్తి పాటల కార్యక్రమం







**చిత్తూర్ జిల్లా ప్రతినిధి 12మే (రిపబ్లిక్ న్యూస్ ):**
అన్నమయ్య రాయచోటి జిల్లా సంబేపల్లి మండలంలో వెలసిన శ్రీదేవరరాయి నల్ల గంగమ్మ తల్లి దేవస్థానం నందు జరిగిన మొలకల పౌర్ణమి జాతర సందర్భంగా "మన సంస్కృతి కళా సంస్థ తిరుపతి, ఆర్.యస్. పూర్ణ చైతన్య మెమోరియల్ ట్రస్టు, చిత్తూరు సంయుక్త ఆధ్వర్యంలో నల్ల గంగమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో మధ్యాహ్నం1 గంట నుండి 4 గంటల వరకు గాయనీ గాయకులచే భక్తి గీతాలాపన కార్యక్రమం నిర్వహించడం జరిగినది, నల్ల గంగమ్మ తల్లి పైన భక్తి పాటలతోను మరియు జాతర పాటలతోను గాయని గాయకులు చక్కగా పాడి భక్తులను అలరింప చేశారు, "మన సంస్కృతి కళా సంస్థ అధ్యక్షులు మరియు ఆర్.యస్ పూర్ణ చైతన్య మెమోరియల్ ట్రస్టు వ్యవస్థాపకులు రంగాని సహదేవ నాయుడు గారి నేతృత్వంలో జరిగిన ఈ భక్తి పాటల కార్యక్రమం లొ సంబేపల్లి స్థానిక, రాయచోటి, మరియు పీలేరు గాయనీ గాయకులు వెంకట శేషయ్య, భాస్కర్ రెడ్డి, సిద్ధమ్మ , రామచంద్ర, లక్ష్మి, పెంచలయ్య, హరినాథ్, రవి, మద్దెరామచంద్ర, కృష్ణమ నాయుడు , మునస్వామి రెడ్డి తదితరులు పాల్గొని పాటలతో అలరించారు కార్యక్రమం ముగింపులో దేవస్థానం వారు గాయనీ గాయకులని పూలమాల కండువాలతో ఘనంగా సత్కారించారు!!

# అప్పుల బాధ తాళలేక కౌలు రైతు ఆత్మహత్య

**బండి ఆత్మకూరు, మే 13, (రిపబ్లిక్ న్యూస్):** మండల పరిధిలోని భోజనం గ్రామంలో అప్పుల బాధ తాళలేక కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చాకలి రాముడు 68 తనకున్న ఎకరం పొలంతో పాటు సుమారు మరో 10 ఎకరాలను కౌలుకు తీసుకొని సాగు చేసేవాడని తెలిపారు.గత కొన్ని ఏళ్లుగా భూమిని కౌలుకు తీసుకుంటూ పంటలు సాగు చేసేవాడని అయితే ఆయనకు చేసిన అప్పులు తీరకపోవడంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

# ఆహార పోషక భద్రతా పథకం పై అవగాహన

## - మండల వ్యవసాయ అధికారిని స్వాతి

## 50 శాతం రాయితీ పై రైతులకు క్రిమిసంహారక మందులు అందజేత



రైతులకు రాయితీపై మందులు పంపిణీ చేస్తున్న వ్యవసాయ అధికారిని స్వాతి

**బండి ఆత్మకూరు ,మే 13, (రిపబ్లిక్ న్యూస్):**
ఆహార,పోషక పదార్థాల సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టినట్లు మండల వ్యవసాయ అధికారిని స్వాతి తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం స్థానిక సచివాలయంలో ఆమె ఎఫ్ ఎన్ ఎస్ 2024 ,25 ఆహార మరియు పోషక భద్రత పథకం పై రైతులకు అవగాహన కల్పించారు. వీటితోపాటు ప్రతి ఒక రైతు మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని ఆమె సూచించారు. ఈ పథకం కింద ప్రభుత్వం బండిఆత్మకూరు మండలంలోనీ మూడు గ్రామాలను ఎంపిక చేసి వాటికి అవసరమైన రసాయనిక ఎరువులు క్రిమిసంహారక మందులు, గడ్డి మందులను 50% రాయితీపై అందజేయనున్నట్లు చెప్పారు. మండలంలోని భోజనం, ఎర్రగుంట్ల, బండి ఆత్మకూరు గ్రామాల్లో మొక్కజొన్న, జొన్న, మినుము పంటల క్లస్టర్ ప్రదర్శన వ్యవసాయ అధికారులు నిర్వహించటం జరిగింది, క్షేత్ర దినోత్సవంలో భాగంగా ఆయా గ్రామాల్లోని రైతులకు 50 శాతం రాయితీపై రసాయనిక ఎరువులు, పురుగు మందులు, గడ్డి మందులు అందించడం జరిగింది. ఈ క్రమంలో బండి ఆత్మకూరులో రైతుల అవగాహన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని రైతులకు క్రిమిసంహారక మందులు, రసాయనిక ఎరువులు, గడ్డి మందులు పంపిణీ చేశారు. అలాగే ఎర్రగుంట్ల,భోజనం గ్రామాలలో కూడా వాటిని పంపిణీ చేయడం జరిగిందనీ ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 3500 ఎకరాల భూములను భారత్ సింధూర్ పారిశ్రామిక వాడ గా నామకరణం చేయండి

## - నంద్యాల జిల్లా కలెక్టర్ కు మాజీ ఎమ్మెల్యే లబ్బి విజ్ఞప్తి



**నంద్యాల, మే 12, రిపబ్లిక్ న్యూస్ ::**నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం మిడుతూరు మండలంలో ఉన్న 3500 ఎకరాలకు భారత్ సింధూర్ పారిశ్రామిక వాడగా నామకరణం చేయాలని నంద్యాల జిల్లా కలెక్టర్ కు మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకట స్వామీ విజ్ఞప్తి చేశారు. సోమవారం నంద్యాల కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో లబ్బి వెంకట స్వామి విజ్ఞాపన పత్రం లో కోరారు.తాను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో 2010 లో పై పాలెం, కలమందలపాడు గ్రామాల్లల్లో సుమారు 4000 ఎకరాల భూములను సర్వే చేయించి ఏపీఐఐసికి అధికారికంగా కేటాయించడం జరిగిందని కలెక్టర్ కు వివరించారు.కొన్ని పనులకు పోగా నేడు 3500 ఎకరాలు భూములు మిగిలి ఉన్నాయని, వీటిని ఏపీఐఐసి ద్వారా నందికొట్కూరు నియోజకవర్గంలో ఉన్న ఎస్సి, ఎస్టీ, మైనార్టీ, బిసి యువతి, యువకులకు పారిశ్రామిక వేత్తలుగా రాణించేలా శిక్షణ ఇచ్చి రోస్టర్ పద్ధతిలో భూములను కేటాయించాలని కోరారు. ఈ పద్ధతి ద్వారా నిరుద్యోగ సమస్యను కూడా నిర్మూలించ వచ్చని సూచించారు.ఈ పారిశ్రామిక వాడకు సమీపంలోనే విమాన శ్రయం ఉందని, రెండు జాతీయ రాహదారులు ఉన్నాయని వివరించారు.

**కలమందలపాడు చెరువుకు హెచ్.ఎన్.ఎస్.ఎస్ ద్వారా సాగునీరు నింపండి**
అదే విధంగా మిడుతూరు మండలం కలమందల పాడు చెరువుకు హంద్రీ నీవా సుజల స్రవంతి కెనాల్ నీటిని నింపాలని కోరారు. ఈ చెరువు ద్వారా మిడుతూరు, జూపాడు బంగ్లా మండలాలకు చెందిన ఇరవై వేల ఎకరాల భూములకు సాగు నీరు అందుతుందని వివరించారు. వీటిని పరిశీలిస్తామని కలెక్టర్ మాజీ ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.

# ఎంపీ బైరెడ్డి శబరి కి ధన్యవాదములు తెలుపుతూ కాశ్మీర్ లో చదివే అగ్రికల్చర్ విద్యార్థుల వీడియో విడుదల

**నంద్యాల, మే 12, రిపబ్లిక్ న్యూస్. ::**
ఆంధ్రప్రదేశ్ కు చెందిన 8 మంది అగ్రికల్చర్ విద్యార్థులు కాశ్మీర్ లో చదువుతూ ఇటీవల భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య యుద్ధ వాతావరణం లో మమ్మూ కాశ్మీర్ నుంచి మా




స్వస్థలాలకు పంపే చర్యలు తీసుకోవాలి మేము నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి ఫోన్ చేశామని, ఎంపీ శబరి మేడం కూల్ గా స్పందించి కేంద్ర ప్రభుత్వం ద్వారా మీకు సహాయం చేస్తానని హామీ ఇవ్వడమే గాక కేంద్ర ప్రభుత్వ అధికారులతో సంప్రదించి మమ్మల్ని కాశ్మీర్ నుంచి ఢిల్లీ కి చేర్చి మాకు అన్ని వసతులు కల్పించి మా స్వస్థలాలకు వెళ్లేందుకు చార్జీలు కూడా ఇచ్చారని మాకు సహాయం చేసిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మేడం కు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామని కాశ్మీర్ లో అగ్రికల్చర్ చదువుతున్న విద్యార్థులు సోషియల్ మీడియా కు వీడియోను సోమవారం సాయంత్రం పంపారు.

# లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు పై రివ్యూ మీటింగ్



కర్నూలు, ప్రతినిధి మే 12(రిపబ్లిక్ న్యూస్)
జి.కబర్థి, చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కర్నూలు వారి సూచనల మేరకు శ్రీ బి. లీలా వెంకట శేషాద్రి, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు వారు కర్నూలు కోర్టు కాంపౌండ్ లో గల న్యాయ సేవా సదన్ నందు "లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు పై రివ్యూ మీటింగ్" నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ "లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు, చట్టపరమైన సలహాలు, జైలు విజిట్లు, కేసుల వివరాలు మరియు పరిష్కారము మొదలగు అంశాలను వివరించారు.అలాగే ఎన్ని కేసెస్ లలో బెల్స్ మంజూరు చేశారో కేసుల యొక్క స్థితిగతులను తెలుసుకొని వాటిని ఏ విధంగా త్వరిత గతిన పరిష్కరించాలో అనే దానిపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివరాం, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, శ్రీమతి ఏ. సులోచన , అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పాల్గొన్నారు.

# వంద రోజుల ఉపాధి కార్మికుల పనిని పెంచాలంటూ కలెక్టర్ని అభ్యర్థించిన

## ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్యా చిత్తూరు జిల్లా సమితి






**చిత్తూర్ జిల్లా ప్రతినిధి 12 మే ( రిపబ్లిక్ న్యూస్ ):**
ఈ రోజు చిత్తూర్ జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, ఐరాల మండలం వైయెస్ గేట్ నందు మట్టపల్లి గ్రామంలో గ్రామస్థులు చేపట్టే వంద రోజుల ఉపాధి కార్మికుల పనిని NFIW చిత్తూర్ జిల్లా శాఖ వారూ సర్వే చేయడం జరిగింది వారి సమస్యల్ని విన్న పిమ్మట కలెక్టర్ గారి తో మెత్తపల్లి గ్రామస్థుల సమస్యని విన్నవిస్తూ, గ్రామస్థులకు 100 రోజుల పని దినాల్ని 200 రోజులు పెంచాలని NFIW మహిళా సమాఖ్య విన్నవించుకోవడం జరిగిండిబి, ఈ కార్యక్రమంలో మట్టపల్లి మహిళా సామాఖ్య శాఖా కి చెందిన రాజేశ్వరి, జ్యోతి, రెడ్డెమ్మ, చిట్టెమ్మ, హేమలత, బుజ్జమ్మా తో బాటు %చీఖీ×ఔ% జిల్లా ప్రదాన కార్యదర్శి . విజయగౌరి జిల్లా ఉపాధ్యక్షురాలు జమిలాబీ,జిల్లా సహాయకార్యదర్శి కోమల, జిల్లా కౌన్సిల్ మెంబర్లు రాజేశ్వరి, హంస, కట్టమంచి జయలక్ష్మి, తదితరలు పాల్గొన్నారు!ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ప్రజల వినతులను స్వీకరించారు ఈ శాఖకు చెందిన అధికారులు ఈ వేదికలో పాల్గొనడం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం అన్నారు!

# నిరంతరాయంగా ఉపగ్రహ పర్యవేక్షణ

## 10 భారతీయ ఉపగ్రహాలకు 24 గంటలు పని

## ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ వెల్లడి

న్యూఢిల్లీ **మే 12 (రిపబ్లిక్ న్యూస్)**



పాకిస్థాన్‌తో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో దేశ సరిహద్దుల తీరప్రాంతాన్ని పర్యవేక్షించడానికి, రక్షించడానికి 10 భారతీయ ఉపగ్రహాలు 24 గంటలు నిర్విరామంగా పనిచేస్తున్నాయని ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ తెలిపారు. కీలకమైన నిఘా డేటాను అందించడం ద్వారా పౌరులను రక్షించడంలో ఈ ఉపగ్రహాలు వ్యూహాత్మక పాత్ర పోషిస్తాయని అన్నారు. మణిపూర్‌లోని ఇంఫాల్‌లో జరిగిన సెంట్రల్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ- 5వ స్నాతకోత్సవంలో ఇస్రో చైర్మన్ ప్రసంగిస్తూ ... భారతదేశపు 7,000 కిలో మీటర్ల సముద్ర తీరం, ఉత్తర భూభాగాలపై నిరంతరం నిఘా ఉంచాల్సిన అవసరం గురించి వివరించారు. మన దేశ భద్రతను నిర్ధారించుకోవాలంటే, మన ఉపగ్రహాల ద్వారా సేవలందించాలన్నారు. మన సముద్ర తీర ప్రాంతాలను మనం పర్యవేక్షించాలన్నారు. మనం మొత్తం ఉత్తర భాగాన్ని నిరంతరం పర్యవేక్షించాలని నారాయణన్ అన్నారు. శాటిలైట్లు-, డ్రోన్ -టె-క్నాలజీ లేకుండా భారతదేశం పూర్తి భద్రతా కవరేజీని సాధించలేమని నారాయణన్ స్పష్టం చేశారు. ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ముఖ్యంగా 'పొరుగువారు' ముప్పును కలిగిస్తున్నందున, రక్షణ సంసిద్ధతకు అంతరిక్ష ఆధారిత నిఘా చాలా కీలకంగా మారింది. జాతీయ భద్రతపై ఇస్రో తీసుకుంటు-న్న చర్యలను, పోషిస్తున్న కీలక పాత్రను ఆయన వివరించారు. భద్రతాపరమైన అంశాలతో పాటు- ఇస్రో ఉపగ్రహాలు వ్యవసాయం, -టె-లీ-ఎడ్యుకేషన్, -టె-లీ-మెడిసిన్, వాతావరణ అంచనాలు, పర్యావరణ పర్యవేక్షణ, ఆహార భద్రత వంటి అనేక పౌర సేవల్లోనూ కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన వివరించారు. ముఖ్యంగా విపత్తుల సమయంలో నష్టాన్ని గణనీయంగా తగ్గించడంలో ఉపగ్రహాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. గతంలో విపత్తుల వల్ల వేలాది మంది ప్రాణాలు కోల్పోతే నేడు ఆ పరిస్థితి లేదని గుర్తుచేశారు. అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన ఘన విజయాలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. చంద్రయాన్-1 ద్వారా చంద్రుడిపై నీటి జాడలను కనుగొన్న తొలి దేశంగా భారత్ నిలిచిందని నారాయణన్ గర్వంగా ప్రకటించారు. ఇప్పటివరకు 34 దేశాలకు చెందిన 433 ఉపగ్రహాలను భారత్ విజయవంతంగా ప్రయోగించిందని తెలిపారు.

-------------------

# కోసిగియ్య స్వామి రథోత్సవం లో పాల్గొన్న ఇరు రాజకీయ పార్టీలు

**మంత్రాలయం మే12(రిపబ్లిక్ న్యూస్):-**
మంత్రాలయం నియోజకవర్గం కోసిగిలోని స్థానిక శ్రీకోసిగయ్య స్వామి రథోత్సవం కనుల విందుగా జరిగింది.కొలిచే వారికీ కొంగు బంగారం అగును. కోరిన కోరికలు తీర్చే వరాల దేవుడు.శ్రీ కోసిగయ్య స్వామి రథోత్సవానికి కోసిగి దొరల వంస్థతులు ఇంటి నుండి పూర్ణ కుంబం వచ్చి రథోస్తవానికి ప్రత్యేక పూజలు చేస్తారు. ఆ తరువాత శ్రీ కోసిగయ్య స్వామి రథోత్సవం పై పూల వర్షం కురుపించారు తరువాత ముందుకు సాగుతుంది. ఈ రథోత్సవానికి మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ



ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి,ముత్తురెడ్డి, రామిరెడ్డి, అయ్యన్న,చిన్న తాయన్న,జ్ఞానేష్,అలాగే కర్నూలుజిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కరెడ్డి సోదరుడు పాలకుర్తి శ్రీనివాసుల రెడ్డి, నాడిగేని మహాదేవ, పెండ్యాల భారద్వాజ్ శెట్టి,వైస్సార్సీపీ నాయకులు వైస్సార్సీపీ కర్నూలు జిల్లా కార్యదర్శి పి. మురళి మోహన్ రెడ్డి, ఎంపీపీ లవకుశ ఈరన్న, నాడిగేని నాగరాజు, జంపాపురం బసిరెడ్డి,అలాగే టీడీపీ నాయకులు కార్యకర్తలు, మరియు వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు ,పాల్గొన్నారు.శ్రీ స్వామి రథోత్సవాన్ని దర్శించుకోవాడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. హీరో దోస్తావని కోసిగి సిఐ మంజునాథ్ ,ఎస్ఐ హనుమంతు రెడ్డి తన సిబ్బంది తో కలిసి ఘట్టి బందోబస్తూ నిర్వహించారు.

# మహానంది క్షేత్రంలో భక్తుల కోలాహలం

**మహానంది, మే 12,( రిపబ్లిక్ న్యూస్):**



మహానంది ఆలయంలో సోమవారం భక్తుల సందడి నెలకొంది. వేలాది సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. భక్తులు ముందుగా రుద్రగుండం, బ్రహ్మగుండం, విష్ణుగుండం కోనేరుల్లో స్నానాలు ఆచరించారు. శ్రీ కామేశ్వరీ దేవి సహిత శ్రీ మహానందీశ్వర స్వామి వార్లను దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేపట్టారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉన్న ఆంజనేయ స్వామి, కోదండ రామాలయం, వినాయక నంది ఆలయాలు దర్శించారు.

# పుట్టగొడుగుల పెంపకం ద్వారా ఆర్థిక ఆదాయం



మహానంది, మే 12, (రిపబ్లిక్ న్యూస్):
పుట్టగొడుగుల పెంపకం ద్వారా ఆర్థిక ఆదాయం లభిస్తుందని మహానంది వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జయలక్ష్మి తెలిపారు. మహానంది వ్యవసాయ కళాశాలలో ఎస్సీ సబ్ ప్లాన్ పథకంలో భాగంగా ఎస్సీ విద్యార్థులకు సోమవారం పుట్టగొడుగుల పెంపకం ఆర్థిక సాధికారత అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ పుట్టగొడుగులు పెంచడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చు అన్నారు. అలాగే పుట్టగొడుగులు ఆహారంలో తరచుగా తీసుకోవడం ద్వారా అనేక పోషక ప్రయోజనాలు ఉంటాయన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ పథకంలో భాగంగా విద్యార్థులకు బ్యాగులు, కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఓఎస్ఏ డాక్టర్ ఎల్. విజయభాస్కర్, ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ జి.ఫరీదా, సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ అంకాల పరమేశ్వరి దేవి 12వ వార్షికోత్సవ వేడుకలు





**మహానంది, మే 12, (రిపబ్లిక్ న్యూస్):**
మండల కేంద్రమైన ఎం. తిమ్మాపురం గ్రామంలో కొలువైన శ్రీ అంకాల పరమేశ్వరి దేవి 12వ వార్షికోత్సవ(పుష్కర) వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఆలయ అర్చకులు ఆర్.రఘుకుమార్ శర్మ, శంకరయ్యలు శ్రీ అంకాల పరమేశ్వరి దేవికి విశేష ద్రవ్యాలతో అభిషేకాలు, అలంకార పూజ, మహా మంగళ హారతి,చండీ హెూమం, శాస్త్రోక్త పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అర్చకులు భక్తులకు ప్రసాదాలు అందజేశారు.

# భక్తజనం మధ్య పల్లకిలో విహరించిన మహానందీశ్వరుడు





**మహానంది, మే 12, (రిపబ్లిక్ న్యూస్):**మహానందిలో సోమవారం రాత్రి పల్లకిసేవ వైభవంగా జరిగింది. ఆలయ ఇన్ స్పెక్టర్ పి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చకులు ముందుగా శ్రీ మహానందీశ్వర స్వామి ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించారు. స్థానిక అలంకార మండపంలో గణపతి పూజ, అలంకార పూజలు చేసి స్వామి, అమ్మవార్లను పల్లకిలో కొలువు చేశారు. ఆలయ ప్రాకారాల్లో స్వామివార్ల ఉత్సవం వైభవంగా జరిగింది. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పల్లకీ ఉత్సవంలో పాల్గొన్నారు.

# పాక్, టిబెట్‌లలో భూకంపం

## పదికిలోమీటర్ లోతులో ప్రకంపనలు -ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని వెల్లడి

న్యూఢిల్లీ,**మే 12 (రిపబ్లిక్ న్యూస్)**
పాకిస్థాన్, టిబెట్లలో భారీ భూకంపం సంభవించింది. పాక్‌లో రెక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 4.6 గా నమోదైంది. టిబెట్‌లోనూ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలు పై భూకంప తీవ్రత 5.7గా నమోదు అయింది. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీఈ విషయాన్ని వెల్లడించింది. పాక్‌లో భూకంప కేంద్రం 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు గుర్తించారు. దీని ప్రభావంతో మరోసారి భూప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని ఎన్‌సీఎస్ వెల్లడించింది. పాకిస్థాన్‌లో భూకంపం సంభవించిన విషయాన్ని ఎన్‌సీఎస్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. 'సోమవారం మధ్యాహ్నం 1.26 గంటలకు పాకిస్తాన్‌లోని పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. భూకంప కేంద్రం 10 కిలోమీటర్ల లోతులో గుర్తించడం జరిగిందని పేర్కొంది.ప్రపంచంలోనే తరచుగా భూకంపాలు సంభవించే దేశాలలో పాకిస్థాన్ కూడా ఒకటి. ఈ దేశంలోని చాలా ప్రాంతాల్లో భూకంపాలు సంభవిస్తుంటాయి. చాలా శక్తివంతమైన భూకంపాలు సంభవించే అవకాశం ఉంటుంది. పాకిస్థాన్ బౌగోళికంగా యురేషియా, భారతీయ టెక్టోనిక్ ప్లేట్స్ మధ్య విస్తరించి ఉంది. యురేషియన్ ప్లేట్ దక్షిణ అంచున బలూచిస్తాన్, గిరిజన ప్రాంతాలు, ఖైబర్



ఫంఖ్తున్వా, గిల్గిట్-బాల్టిస్థాన్ ప్రావిన్స్‌లు ఉన్నాయి. ఇక దక్షిణాసియాలని భారత్ ప్లేట్ వాయువ్య అంచున సింధ్, పంజాబ్, పాక్ ఆక్రమిత జమ్మూ కశ్మీర్ ప్రావిన్స్‌లు ఉన్నాయి. ఈ రెండు టెక్టోనిక్ ప్లేట్స్ ఢీకొనడం వల్ల తరచూ తీవ్రమైన భూకంపాలు సంభవిస్తున్నాయని ఎన్‌సీఎస్ అధికారులు వివరించారు. ఇకపోతే టిబెట్‌లోనూ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలు పై భూకంప తీవ్రత 5.7గా నమోదు అయింది. సోమవారం తెల్లవారుజాము 2.41 గంటలకు ఈ భూకంపం సంభవించింది. ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణ నష్టం లేదని అక్కడి అధికారులు వెల్లడించారు. అర్ధరాత్రి 2.41 గంటల సమయంలో భూకంపం వచ్చినట్లు జాతీయ భూకంప పరిశోధనా కేంద్రం వెల్లడించింది. దేశవ్యాప్తంగా ప్రకంపనలు వచ్చినట్లు పేర్కొంది. మూడు రోజుల కిందట కూడా టిబెట్‌లో భూకంపం వచ్చింది. అయితే, అది రిక్టర్ స్కేల్‌పై 3.7గా నమోదైంది. ఎన్‌సీఎస్ తెలిపిన వివరాల ప్రకారం.. భూకంపం 10 కిలోమీటర్ల లోతులో సంభవించిందని, దీనివల్ల భూకంపం తర్వాత ప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. కాగా మే 8న భూకంపం వచ్చిందని, అది 3.7 తీవ్రతతో ఈ ప్రాంతాన్ని కుదిపేసిందని పేర్కొంది. ఇలాంటి భూకంపాలు భూమి ఉపరితలానికి దగ్గరగా ఎక్కువ శక్తిని విడుదల చేయడం వల్ల లోతైన భూకంపాల కంటే ప్రమాదకరమైనవని, ఇది బలమైన భూప్రకంపనలకు భవన నిర్మాణాలు కూలిపోయి.. ప్రాణ నష్టాన్ని కలిగిస్తుందని ఎన్‌సీఎస్ తెలిపింది. కాగా ఇటీ-వల కాలంలో భూకంపాలు ప్రజలకు తీవ్ర ఆందోళనలు కలిగిస్తున్నాయి. తరచూ ఏదో ఒక దేశంలో భూకంపం సంభవిస్తోంది. ఇటీవలే థాయిలాండ్‌లో సంభవించిన భూకంపం వల్ల తీవ్ర ఆస్తి, ప్రాణనష్టం కలిగింది. కొద్ది రోజుల క్రితమే భారత్, పాకిస్థాన్‌లలో భూమి స్వల్పంగా కంపించింది. అయితే ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగలేదు. తాజాగా టిబెట్‌లో భూకంపం సంభవించింది. అయితే ఇప్పటి వరకు ప్రాణ నష్టం జరగలేదని తెలియవచ్చింది. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# వ్యవసాయ విద్యార్థులకు తప్పిన ప్రమాదం






**మహానంది, మే 12, (రిపబ్లిక్ న్యూస్):**
రైల్వే గేటును మూసేసిన సమయంలో వేగంగా వస్తున్న కారు అదుపు తప్పి రైల్వే గేటును ఢీకొని పట్టాల పైకి వచ్చిన సంఘటనలో ముగ్గురు వ్యవసాయ విద్యార్థులకు ప్రమాదం తప్పిన సంఘటన సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. రైల్వే ఏఎస్ఐ హనుమారెడ్డి వివరాల మేరకు మహానంది వ్యవసాయ కళాశాలలో అగ్రికల్చర్ బీఎస్సీ మూడో సంవత్సరం చదువుతున్న ముగ్గురు విద్యార్థులు కర్నూలు నుంచి కళాశాలకు వస్తున్నారని, అప్పటికి తిరుపతి నుంచి గుంటూరు వెళ్లే రైలు వస్తుండడంతో గాజులపల్లె రైల్వే స్టేషన్ వద్ద గేటు మూశారన్నారు. కారు వేగంగా రావడంతో అదుపుతప్పి రైల్వే గేటును ఢీకొని పట్టాలపైకి వచ్చి ఆగిపోయిందని చెప్పారు. సమయానికి గెట్ మెన్ అప్రమత్తమై రైలును నిలిపేశారని, అదృష్టవశాత్తూ పెద్ద ప్రమాదం తప్పడంతో విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారన్నారు. ప్రమాద విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఇదిలా ఉండగా రైల్వే గేటు దెబ్బ తినడంతో మరమ్మతులు చేస్తున్న సమయంలో కొన్ని గంటల పాటు ట్రాఫిక్ జామ్ నెలకొంది. మహానంది నుంచి గాజులపల్లె, గాజులపల్లె నుంచి మహానందికి వెళ్లే వాహనాలు వందల సంఖ్యలో ఆగిపోగా ప్రయాణీకులు తీవ్ర అవస్థలు పడ్డారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

# నితిన్ 'తమ్ముడు' నుంచి స్పెషల్ వీడియో



వేణు శ్రీరామ్ దర్శకత్వంలో నితిన్ నటించిన తాజా చిత్రం 'తమ్ముడు'. ఈ మూవీ నుంచి స్పెషల్ వీడియోను తాజాగా మేకర్స్ విడుదల చేశారు. "మూడ్ ఆఫ్ తమ్ముడు. మీ అందరినీ ఆశ్చర్యపరిచే అద్భుతమైన పాత్రలతో నిండిన వైల్డ్ వరల్డ్" అనే క్యాప్షన్‌తో నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ ప్రత్యేక వీడియోను అభిమానులతో పంచుకుంది. ఈ వీడియో ద్వారా మూవీలో నటించిన ప్రధాన నటీనటులు, వారి పాత్రలను పరిచయం చేశారు. నితిన్, లయ, సప్తమీ గౌడ, శ్వాసికా విజయ్, సౌరభ్ సచ్‌దేవ, వర్ష బొల్లమ్మ పాత్రలను ఇందులో పరిచయం చేశారు మేకర్స్. ఇక, చాలా గ్యాప్ తర్వాత సీనియర్ నటి లయ మరోసారి ఈ చిత్రం ద్వారా మళ్లీ తెరపై కనిపించనున్నారు. ఆమె హీరో నితిన్ అక్క పాత్రల్లో కనిపించనున్నారు. తమ్ముడు చిత్రాన్ని స్టార్ నిర్మాత దిల్ రాజు భారీ స్థాయిలో నిర్మించారు. ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్, కమర్షియల్ ఎలిమెంట్స్‌తో రూపొందుతున్న ఈ సినిమా ప్రేక్షకులను తప్పక ఆకట్టుకుంటుందని అంటున్నారు. జూలై 4వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమాకు అజనీశ్ లోక్‌నాథ్ బాణీలు అందించారు.

# "మళ్లీ మొదలైంది... ఈసారి ముగిద్దాం"

## పవన్ 'ఓజీ'పై కీలక అప్‌డేట్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్, యువ దర్శకుడు సుజీత్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'ఓజీ'. చాలా కాలంగా ఈ మూవీ షూటింగ్ వాయిదా పడ్డ విషయం తెలిసిందే. అయితే, ఈ చిత్రం షూటింగ్ ఇవాళ పునఃప్రారంభమైనట్లు మేకర్స్ ప్రకటించారు. ఇందుకు సంబంధించిన ఓ ఫొటోను నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా అభిమానులతో పంచుకుంది. "మళ్లీ మొదలైంది... ఈసారి ముగిద్దాం" అనే క్యాప్షన్ తో షూటింగ్ స్పాట్ ఫొటోను షేర్ చేశారు.

అయితే, షూట్‌లో పవర్ స్టార్ పాల్గొన్నారా లేదా అనేది క్లారిటీ లేదు. ఎప్పుడు పాల్గొంటారు అనేది ఆసక్తికరంగా మారింది. కానీ 'ఓజీ' సినిమా రీస్టార్ట్ అయ్యిందనే వార్త పవన్ అభిమానులకు పూనకాలు తెప్పిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎందుకంటే అభిమానులంతా ఈ మూవీ కోసమే వెయిట్ చేస్తున్నారు. ఇందులో పవన్ గ్యాంగ్‌స్టర్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ పూనకాలు తెప్పించింది. ఇక, ఇటీవలే హరిహర వీరమల్లు షూటింగ్ పూర్తి చేసిన పవన్.. ఇప్పుడు 'ఓజీ' మూవీని పూర్తి చేసే పనిలో పడ్డారు. ఈ క్రమంలో నేటి నుంచి చిత్రీకరణ కొనసాగిస్తున్నారు. ఇందులో పవన్ కల్యాణ్‌తో పాటు ఇమ్రాన్ హష్మి, అర్జున్ దాస్, శ్రియా రెడ్డి ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. పవర్‌స్టార్ సరసన ప్రియాంక మోహనన్ హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రముఖ నిర్మాత డీవీవీ దానయ్య భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నారు.




# విమర్శలను సవాల్ గా తీసుకుంటా : సమంత



స్టార్ హీరోయిన్ సమంత.. ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తూనే ఉంటారన్న విషయం తెలిసిందే. పాడ్ కాస్ట్ లో.. ఇంటర్వ్యూల్లో.. ఆమె చేసిన కామెంట్స్ ఎప్పటికప్పుడు వైరల్ అవుతూనే ఉంటాయి. తాజాగా తనపై వచ్చిన విమర్శలపై రెస్పాండ్ అయ్యారు సమంత. విమర్శలను తాను ఎప్పుడూ ఒక సవాలుగానే స్వీకరిస్తానని తెలిపారు.

"నేను ప్రతిరోజూ నన్ను నేను మెరుగ్గా మార్చుకోవడానికి ప్రయత్నిస్తూనే ఉంటాను. జీవితం నాపై ఎలాంటి విమర్శలు ఎదుర్కొన్నా.. ప్రతి అనుభవం నుంచి ఏదో ఒకటి నేర్చుకోవడానికి నేను అలవాటు పడిపోయా. నన్ను విమర్శించినప్పుడు లేదా తిట్టినప్పుడు కూడా.. నేను దానిని ఒక సవాలుగా భావించాను.. భావిస్తాను కూడా" అని చెప్పారు."నేను నా జీవితంలో ఎక్కువ భాగం ఐడెంటిటీ కోసం వెతుకుతున్నా. తన ప్రయాణమంతా ఒక పాఠం లాంటిది. ఎవరైనా నా గురించి ఎప్పుడు ఎలాంటి విధంగా తప్పుగా ఆలోచిస్తే పర్వాలేదని నా జర్నీ నాకు నేర్పుతోంది. అందరూ నన్ను ప్రేమించాల్సిన అవసరం లేదు. అది సరైన విషయం" అని సమంత తెలిపారు.
తాను కెరీర్ ప్రారంభంలో సక్సెస్ చూశానని చెప్పిన సామ్, వరుస సినిమాలు హిట్ అయ్యానని, దీంతో అంతా గోల్డెన్ లెగ్ ఆఫ్ తెలుగు సినిమా అని పిలిచేవారని అన్నారు. పోటీలో భాగమైపోయానని, కానీ ఫెయిల్యూర్స్ వల్లే ఎన్నో విషయాలు నేర్చుకున్నానని చెప్పారు. తన మూవీ తొలిసారి ఫ్లాప్ అయినప్పుడు కుమిలిపోయానని అన్నారు.

# ప్రేమలు బ్యూటీకి మరో బంపర్ ఆఫర్..!

మలయాళ భామ మమితా బైజు ప్రేమలు సినిమాతో సౌత్ లో సూపర్ క్రేజ్ ని తెచ్చుకుంది. ప్రేమలు ఒక రెగ్యులర్ లవ్ స్టోరీనే కానీ అందులో నటించిన మమితా తన క్యూట్ లుక్స్, ఎక్స్ ప్రెషన్స్ తో యువత హృదయాలను దోచేసింది. ప్రేమలు బ్యూటీకి వచ్చిన ఈ క్రేజ్ ని క్యాష్ చేసుకోవాలని దర్శక నిర్మాతలు ప్రయత్నిస్తున్నారు. ముఖ్యంగా టాలీవుడ్ లో మమితా బైజుకి ఉన్న ఫ్యాన్స్ దృష్టిలో ఉంచుకుని ఆమెను ఇక్కడ సినిమాల్లో తీసుకోవాలని చూస్తున్నారు.
ఇప్పటికే మాస్ మహరాజ్ రవితేజ సినిమాలో మమితా నటిస్తుందని తెలుస్తుంది. కిశోర్ తిరుమల డైరెక్షన్ లో చేస్తున్న అనార్కలి సినిమాలో మమితా బైజు నటిస్తుందని టాక్. ఈ సినిమాలో కయదు లోహార్ కూడా మరో హీరోయిన్ గా నటిస్తుందని చెబుతున్నారు. ఐతే ఈ సినిమాతో పాటుగా మమితా టాలీవుడ్ లో మరో బంపర్ ఆఫర్ అందుకుందని ఫిల్మ్ నగర్ టాక్. తెలుగులో ఒక క్రేజీ సినిమాలో హీరోయిన్ గా మమితాని ఒకే చేశారట.క్రేజీ హీరో స్టార్ డైరెక్టర్ కాంబినేషన్ లో రాబోతున్న ఈ సినిమాలో హీరోయిన్ పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుందని తెలుస్తుంది. మమితా కూడా స్టోరీ వినగానే కనెక్ట్ అయ్యిందట. తెలుగులో ఎప్పటి నుంచో నటించాలని ఉన్నా సరైన కథ దొరక్క సైలెంట్ గా ఉంది మమితా బైజు. ఐతే ఇప్పుడు అమ్మడు వరుస తెలుగు సినిమాలు చేసేందుకు రెడీ అయ్యింది. రవితేజ సినిమాలో మంచి రోల్ చేస్తుందని తెలుస్తుండగా ఈ సినిమాతో పాటు మరో కొత్త సినిమాకు లాక్ అయినట్టు తెలుస్తుంది. స్క్రీన్ మీద మమితా క్యూట్ ఎక్స్ ప్రెషన్స్ కుర్రాళ్లను గిలిగింతలు పెట్టిస్తుంది. అందుకే యూత్ లో ఆమెకు ఉన్న ఈ క్రేజ్ ని పర్ఫెక్ట్ గా వాడుకోవాలని చూస్తున్నారు. మమితా బైజు తెలుగుతో పాటుగా తమిళ్, మలయాళ సినిమాల్లో రాణిస్తుంది. ప్రస్తుతం అమ్మడు దళపతి విజయ్ జన నాయగన్ లో కూడా ఇంపార్టెంట్ రోల్ చేస్తుంది. ఆ సినిమాలో పూజా హెగ్డే కూడా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. సౌత్ లో తన మార్క్ నటనతో ఆకట్టుకుంటున్న మమితా తెలుగులో బిజీ హీరోయిన్ గా ఛాన్స్ లు అందుకోవాలని చూస్తుంది. ప్రేమలుతో ఆల్రెడీ మమితాకు తెలుగు



# పాన్ ఇండియా చిత్రాలు ఒక పెద్ద స్కాం

## : అనురాగ్ కశ్యప్ సంచలన వ్యాఖ్యలు



ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ మరోసారి సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. హిందీ చిత్ర పరిశ్రమలోని పని సంస్కృతి నచ్చక తాను బాలీవుడ్‌ను విడిచిపెట్టినట్లు ఇటీవల ప్రకటించిన ఆయన, తాజాగా 'పాన్ ఇండియా' చిత్రాల ట్రెండ్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఇదొక 'భారీ కుంభకోణం' తప్ప మరొకటి కాదని ఆయన అభిప్రాయపడ్డారు. 'ది హిందూ' పత్రిక నిర్వహించిన 'ది హడిల్' కార్యక్రమంలో మాట్లాడుతూ, ఈ భారీ బడ్జెట్ చిత్రాల వెనుక ఉన్న వాస్తవాలను ఆయన నిర్మొహమాటంగా వెల్లడించారు.ఈ సందర్భంగా అనురాగ్ కశ్యప్ మాట్లాడుతూ, "నా దృష్టిలో పాన్-ఇండియా అనేది ఒక పెద్ద స్కాం. ఒక సినిమా నిర్మాణానికి మూడు నుంచి నాలుగేళ్లు పడుతుంది. ఆ సినిమా మీదే చాలా మంది ఆధారపడి జీవిస్తుంటారు. వారి జీవనశైలి కూడా దానిపైనే ఆధారపడి ఉంటుంది. సినిమాపై పెట్టే డబ్బంతా పూర్తిగా సినిమా నిర్మాణానికి చేరదు. ఒకవేళ చేరినా, అది భారీ, అవాస్తవిక సెట్లకే ఎక్కువగా ఖర్చవుతుంది, దీనికి అర్థం లేదు. ఇలాంటి సినిమాల్లో కేవలం 1 శాతం మాత్రమే విజయం సాధిస్తాయి" అని ఆయన పేర్కొన్నారు.విజయవంతమైన చిత్రాలను అనుకరించే ధోరణిపై కూడా అనురాగ్ స్పందించారు. "యూరి: ది సర్జికల్ స్ట్రైక్ చిత్రం విజయం సాధించగానే అందరూ దేశభక్తి చిత్రాలు చేయడం మొదలుపెట్టారు. 'బాహుబలి' తర్వాత, ప్రతి ఒక్కరూ ప్రభాస్ లేదా మరెవరితోనో ఇలాంటి భారీ సినిమాలు చేయాలని చూశారు. 'కేజీఎఫ్' విజయవంతం కాగానే అందరూ దాన్నే అనుకరించాలని చూశారు. అక్కడే కథ చెప్పే విధానంలో క్షీణత మొదలవుతుంది" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.దేశవ్యాప్తంగా తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం తదితర బహుళ భాషల్లో విడుదలవుతూ, విస్తృత మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకునే చిత్రాలను పాన్-ఇండియా సినిమాలుగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. 2015లో 'బాహుబలి' చిత్రం అసాధారణ విజయం సాధించిన తర్వాత ఈ భావనకు విశేష ప్రాచుర్యం లభించింది. ఆ తర్వాత అల్లు అర్జున్ నటించిన 'పుష్ప: ది రైజ్' వంటి చిత్రాలు కూడా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్నాయి.కాగా, అనురాగ్ కశ్యప్ దర్శకత్వం వహించిన 'కెన్నెడీ' చిత్రం ఇంకా భారతీయ థియేటర్లలో విడుదల తేదీని ఖరారు చేసుకోలేదు. నటుడిగా ఆయన ఇటీవల 'రైఫిల్ క్లబ్' మరియు 'విడుదలై పార్ట్ 2' చిత్రాల్లో కనిపించారు.

# నందమూరి నాలుగోతరం హీరో.. మొదలెట్టేశాడు




హృతిక్ రోషన్- ఎన్టీఆర్ ఎంత గొప్ప డాన్సర్లు అన్నది చెప్పాల్సిన పనిలేదు. అలాంటి టాప్ డాన్సర్ల మధ్య %-%వార్ 2%-%లో ఓ సాంగ్ ప్లాన్ చేసిన సంగతి తెలిసిందే. ఇద్దరి కాంబినేషన్ లో ఓ స్పెషల్ సాంగ్ డిజైన్ చేసా రు. మార్చిలో ఆ పాట చిత్రీకరణ జరపాలనుకున్నారు. సరిగ్గా రిహార్సల్స్ చేస్తోన్న సమయంలో హృతిక్ కాలికి గాయమైంది. దీంతో ఆ పాట చిత్రీకరణ తాత్కాలికంగా వాయిదా పడింది. తారక్ పై సన్నివేశాల చిత్రీ కరణ పూర్తి కావడంతో హైదరాబాద్ కి వచ్చేసాడు. అప్పటి నుంచి ఆ పాట చిత్రీకరణ వాయిదా పడుతుంది. ఆ పాట కోసం తారక్ మళ్లీ ముంబై వెళ్తాడని ప్రచారం జరుగుతోంది కానీ ఇంత వరకూ అది జరగలేదు. అయితే ఈ సాంగ్ షూట్ జూన్ లో ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ప్రతిష్టాత్మక యశ్ రాజ్ స్టూడియోలోనే ఈపాట చిత్రీకరణకు సంబంధించి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సాంగ్ షూట్ పూర్తయితే తారక్ పూర్తిగా రిలీవ్ అయినట్లే. మళ్లీ డబ్బింగ్ చెప్పే సమయం లోనే ముంబై వెళ్లాల్సి ఉంటుంది. అలాగే అదే నెలలో కొత్త షెడ్యూల్ ప్లాన్ చేస్తున్నారు. దీంతో మొత్తం టాకీ పూర్తవుతుందని సమాచారం. ఈ స్పెషల్ సాంగ్ కోసం మూడు కోట్లు ఖర్చు చేస్తున్నారుట. యశ్ రాజ్ స్టూడియోస్ లో భారీ సెట్లు వేస్తున్నట్లు సమాచారం. ఈ సాంగ్ పై అభిమానుల్లో భారీ అంచనాలున్నాయి. హృతిక్ తో తారక్ తలపడం ఇదే తొలిసారి. గతంలో రామ్ చరణ్ తో కలిసి నాటు నాటు పాటకు డాన్సు చేసిన సంగతి తెలిసిందే. ఆ పాట సూపర్ హిట్ అయింది. ఆ పాటకు ఏకంగా ఆస్కార్ అవార్డు కూడా వచ్చింది. ఇప్పుడు హృతిక్ రోషన్ తో చేసే సాంగ్ అంతకు మించి హైలైట్ అవుతుందని అంచనాలున్నాయి. హృతిక్ రోషన్ ఇండి యా లోనే గ్రేట్ డాన్సర్. బాలీవుడ్ నటులంతా హృతిక్ డాన్సుకు ఫిదా అవుతుంటారు. మరి ఆయన డాన్సు గురించి తారక్ ఏమంటాడో చూడాలి.

# అర్జీదారులు "మీకోసం" వెబ్సైట్ నందు దరఖాస్తుల తాజా పరిస్థితులను తెలుసుకోండి

**-సమస్యలపై పరిష్కార సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబర్ ను సంప్రదించగలరు.**

**-రీఓపెన్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించండి.**

**-పిజిఆర్ఎస్ కు 203 దరఖాస్తులు.**

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

**నంద్యాల ప్రతినిధి, మే, 12, రిపబ్లిక్ న్యూస్ :-** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల సమాచారాన్ని "meekosam.ap.gov.in" వెబ్సైట్ నందు అర్జీదారులు సమస్య తాలూకు తాజా పరిస్థితులను తెలుసుకోవచ్చుని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల తాజా సమాచారాన్ని"meekosam.ap.gov.in" వెబ్సైట్ నందు అర్జీదారులు తెలుసుకోవచ్చున్నారు. దరఖాస్తుదారులు అర్జీల నమోదు, ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని కూడా తెలుసుకునేందుకు 1100 నెంబర్ ను సంప్రదించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే మాత్రమే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. వినతులలో రెవెన్యూ శాఖకు సంబంధించిన ఫిర్యాదులు అధిక శాతం వస్తున్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించడంతో పాటు రీఓపెన్ దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలు, తహశీల్దార్లను ఆదేశించారు. అర్జీదారుల వినతులను సక్రమంగా పరిష్కరించని కారణంగా 47 దరఖాస్తులు రీఓపెన్ అయ్యాయని వీటన్నింటివి నాణ్యతతో పరిష్కరించాలన్నారు. విఐపి దరఖాస్తులకు సంబంధించి పెండింగ్ లో వున్న 7 అర్జీలను త్వరితగతిన పరిష్కరించేలా చూడాలన్నారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై అర్జీదారుల అభిప్రాయ సేకరణకు సంబంధించి ఇప్పటి వరకు 42.84 శాతం సేకరించడం జరిగిందని ఇంకా గోస్పాడు, బండి ఆత్మకూరు, రుద్రవరం, నందికొట్కూరు మండలాల్లో తక్కువ శాతం పూర్తి చేశారని మెరుగైన పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని డిఎల్డిఓలను కలెక్టర్ ఆదేశించారు.గ్రామ, వార్డు సచివాలయ సర్వేలలో భాగంగా మన మిత్ర క్యాంపెయిన్ కు సంబంధించి ఇంకా 4 శాతం పెండింగ్ ఉందని అందులో ఆళ్లగడ్డ (రూరల్), నందికొట్కూరు (అర్బన్), పగిద్యాల, డోన్



(అర్బన్) తదితర మండలాల్లో వెరసి మొత్తం 26,052 పెండింగ్ ఉన్నాయని, వర్క్ ఫ్రమ్ హోంకు సంబంధించి నంద్యాల (అర్బన్), సిరివెళ్ల, ఆళ్లగడ్డ మండలాల్లో 2044 పెండింగ్లో ఉన్నాయని సంబంధిత సర్వేను వెంటనే పూర్తి చేయాలన్నారు. అలాగే మిస్సింగ్ సిటిజన్స్ కు సంబంధించి 94, సిటిజెన్ ఈకేవైసి 2,47,988 మందికి పెండింగ్ లో ఉన్నాయని వాటిని తక్షణమే పూర్తి చేయాలన్నారు. చిల్డ్రన్ వితౌట్ ఆధార్, మైగ్రేట్ వితిన్ ఎపి కోఆర్డినేట్స్, వాహన డేటాకు సంబంధించి పెండింగ్ లో ఉన్న డేటాను త్వరితగతిన సర్వే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో బంగారు కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు 975



మార్గదర్శులను గుర్తించడం జరిగిందని, ఆళ్లగడ్డ మండలం నుండి ఇంకా మార్గదర్శుల నివేదిక రావాల్సి ఉందని వెంటనే పంపేలా చర్యలు తీసుకోవాలని ఆళ్లగడ్డ తహశీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా సంగమేశ్వరం వద్ద కృష్ణా నదిలో అనుమతులు లేకుండా బోట్లు నడపడం జరుగుతోందని సదరు అనుమతులకు సంబంధించి పర్యాటకశాఖ అధికారులతో కోఆర్డినేట్ చేసుకుని నివేదిక ఇవ్వాలని ఆత్మకూరు ఆర్డీఓను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న సిహెచ్సి, పిహెచ్సి ఆరోగ్య కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న వైద్యులు సమయ పాలన పాటిస్తూ పేదలకు ఓపికతో మెరుగైన వైద్య సేవలు అందించేలా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

1) గోస్పాడు మండలం పసురపాడు గ్రామ కాపురస్తురాలు సరస్వతి తనకు గ్రామ పొలిమేరలో సర్వే నెంబరు 270 లో 4.30 సెంట్ల పొలం ఉన్నదనీ రిసర్వే జరిపిన తరువాత 3.81 సెంట్ల మాత్రమే ఆన్లైన్లో చూపిస్తోందని, 0.49 సెంట్లు మిగులు భూమి కింద చూపిస్తుందని నా మిగులు స్థలాన్ని ఇప్పించాల్సిందిగా కోరుతూ జిల్లా కలెక్టర్ కు




దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

2) ఆత్మకూరు మండలం కిష్టాపురం గ్రామ నివాసి స్వామిరెడ్డి తన ఇల్లు మెయిన్ రోడ్డుకు ఆనుకొని ఉన్నదనీ, ఆ రోడ్డును కొందరు వ్యక్తులు మూసివేసి చెత్త,చెదారం,కంప చెట్లు వేయడం వల్ల మురికి నీరు నిల్వ ఉండి దుర్గంధం వ్యాపిస్తోందని... పలుమార్లు చెప్పినప్పటికీ వినటం లేదని మా సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

3) కొత్తపల్లె మండల కేంద్రానికి చెందిన వెంకటేశ్వరులుకు మండలంలో సర్వే నంబర్ 681 మరియు 682 లో 4 ఎకరాల 35 సెంట్ల భూమి చెరువు మునగు కింద పోయి దాదాపు ఒక సంవత్సర కాలం అవుతోందని నష్ట పరిహారం చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో 203 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

---

# మే 31 న జరిగే ఛలో సిద్దేశ్వరం ప్రజా బహిరంగసభను విజయవంతం చేయండి.

**-ప్రజలకు పిలుపునిచ్చిన రాయలసీమ సాగునీటి సాధన సమితి.**

**నంద్యాల మే, 12, రిపబ్లిక్ న్యూస్ :-** పాలకుల వివక్ష రాయలసీమ సమాజానికి పెనుశాపంగా మారిందని రాయలసీమ సాగునీటి సాధన సమితి నాయకులు ఆరోపించారు.సిద్దేశ్వరం అలుగు ప్రజా శంఖుస్థాపన 9వ వార్షికోత్సవం సందర్భంగా మే 31 న సంగమేశ్వరం లో జరిగే ప్రజా బహిరంగసభ విజయవంతానికై నంద్యాల పట్టణం ఛాంద్ బాడా, బాలాజీ కాంప్లెక్స్ మరియు మండలం లోని చాబోలు, మునగాల,అయ్యలూరు, పెద్దకొట్టాల, పోలూరు, పాండురంగాపురం గ్రామాలలో సమితి నాయకులు విస్తృతంగా పర్యటిస్తూ ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా సమితి నాయకులు భాస్కర్ రెడ్డి, పట్నం రాముడు, జానో జాగో కన్వీనర్ మహబూబ్ భాష, చంద్రశేఖర్ రెడ్డిలి మాట్లాడుతూ.. రాయలసీమలో మరమ్మత్తులకు నోచుకోక ఉన్న ప్రాజెక్టులు..వీటి కింద వున్న పంటకాలువల మరమ్మత్తులకు 1500 కోట్లు ఖర్చుపెడితే వచ్చే ఖరీఫ్ సీజన్ కు పదిలక్షల ఎకరాలకు నీరందించవచ్చునీ.. తద్వారా ప్రతి సంవత్సరం వ్యవసాయ ఉత్పాదనలతో పదివేల కోట్ల రూపాయల ఆదాయాన్ని సృష్టించవచ్చునీ రాయలసీమ సాగునీటి సాధన సమితి అనేక రూపాలుగా ప్రభుత్వానికి నివేదించినా పాలకులలో చలనం రావడం లేదని విమర్శించారు. సాగునీటి హక్కులను పూర్తిగా వినియోగించుకోవడానికై రిజర్వాయర్ల నిర్మాణాలను చేపట్టాలని ప్రభుత్వం ముందు వుంచితే నిధులు లేవంటూనే అమరావతి కేంద్రంగా వేలాది కోట్ల రూపాయలను విడుదల చేస్తున్నారనీ రాయలసీమ పట్ల



పాలకుల నిర్లక్ష్య వైఖరిని ప్రజలకు వివరించారు.పట్టిసీమ పూర్తయితే శ్రీశైలం నీళ్ళన్నీ రాయలసీమకే అన్న పాలకులు ఆ హామీని నిలబెట్టుకుపోగా ఇప్పుడు గోదావరి బనకచర్ల తో రాయలసీమకు గేమ్ ఛేంజర్ అంటూ మరోసారి రాయలసీమ సమాజాన్ని మోసపుచ్చేందుకు చూస్తున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా నదీ జలాల పంపిణీలో అత్యంత కీలకమైన శ్రీశైలం ప్రాజెక్టు ఉన్న కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేయాలని రాయలసీమ సమాజం ముక్తకంఠంతో ఎలుగెత్తుతుంటే అదేమీ చెవికెక్కనట్లుగా కె ఆర్ ఎం బి ని విజయవాడలో ఏర్పాటు చేస్తామని ప్రకటించడం రాయలసీమ సమాజాన్ని అపహాస్యం చేయడమేనని ఘాటుగా విమర్శించారు. సిద్దేశ్వరం అలుగు నిర్మించడం వలన 60 టీఎంసీ ల నీరు నిల్వ వుండి గొంతెండిపోతున్న రాయలసీమ ప్రాంతానికి త్రాగునీరు ఇవ్వడమే గాక లక్షలాది ఎకరాలకు సాగునీరు ఇవ్వొచ్చని రాయలసీమ ప్రజల ఆకాంక్ష ఐన సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సిద్దేశ్వరం అలుగు నిర్మాణం వలన రాయలసీమ ప్రాంతానికి కలిగే ప్రయోజనాలను సమితి నాయకులు ఆయా గ్రామాల ప్రజలకు వివరించారు .మే 31 న సంగమేశ్వరంలో జరిగే ఛలో సిద్దేశ్వరం ప్రజా బహిరంగసభలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయా గ్రామాల ప్రజలకు సమితి నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బహిరంగ సభకు సంబంధించి కరపత్రంతో పాటు డిమాండ్లతో కూడిన స్టిక్కర్ ని గడప గడపకు పంపిణీ చేసారు.

# నందికొట్కూరు మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించండి.

**రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సమావేశం**



**నంద్యాల, మే 12, రిపబ్లిక్ న్యూస్ ::**నంద్యాల జిల్లా నందికొట్కూరు మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. సోమవారం అమరావతిలోని వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ను నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ డి. సుధాకర్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి నంద్యాల జిల్లా లోని మున్సిపాలిటీలలో ఉన్న పలు సమస్యలపై చర్చించారు. మేజర్ గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అయిన నందికొట్కూరు మున్సిపాలిటీలో నిధుల కొరతతో అభివృద్ధి కుంటుపడిందని మంత్రి నారాయణ దృష్టికి మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి తెచ్చారు. ఇటీవల జరిగిన రాజకీయ మార్పుల గురించి కూడా మంత్రికి వివరించారు. మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిల సహకారంతో నందికొట్కూరు మున్సిపాలిటీ అభివృద్ధికి పాటుపడతామని చైర్మన్ సుధాకర్ రెడ్డి చెప్పడంతో మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు, సహకారం కూడా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని మంత్రి నారాయణ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి హామీ ఇచ్చారు.

# పిఎం సూర్య ఘర్ పథకానికి అర్హులైన లబ్ధిదారుల జాబితా సిద్ధం జేయండి.

**-గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి.**

**-ఉపాధి వేతన దారుల సరాసరి దినసరి రేటును గణనీయంగా పెంచండి.**

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

**నంద్యాల ప్రతినిధి, మే, 12, రిపబ్లిక్ న్యూస్ :-** ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం కింద ప్రతి నియోజకవర్గంలో పదివేల ఇళ్లపై సోలార్ ఫలకలు ఏర్పాటు చేసేలా ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించిందని ఈ మేరకు మండలాల వారీగా అర్హులైన లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవవారం కలెక్టర్ ఛాంబర్ నుండి పిఎం సూర్య ఘర్, హౌసింగ్, ఉపాధి హామీ పనులపై సంబంధిత అధికారులతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ పిఎం సూర్యఘర్ పథకం క్రింద కేటాయించిన లక్ష్యంలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 1,10,348 వినియోగదారులు నమోదు కాగా 87,862 దరఖాస్తులు అర్హత పొందాయని మిగిలిన దరఖాస్తులను పరిశీలించి పూర్తి చేసేలా స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓలు, ఎఈలు చర్యలు తీసుకోవాలన్నారు. సోలార్ ఫలకలు అమర్చే వెండర్ పేరు, ఫోన్ నెంబరు వివరాలను స్పెషల్ ఆఫీసర్లకు



అందజేయాలని విద్యుత్ శాఖ ఎస్ఈని కలెక్టర్ ఆదేశించారు. తక్కువ శాతం పురోగతి సాధించిన బనగానపల్లె, రుద్రవరం, సిరివెళ్ల, బండి ఆత్మకూరు, పాణ్యం, నంద్యాల, కోవెలకుంట్ల, సంజామల, ఔకు, బేతంచర్ల, ప్యాపిలి మండలాల ఎఈలను కలెక్టర్ అందుకు గల కారణాలు అడిగి తెలుసుకుంటూ మండలాల వారిగా లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి. రాష్ట్రవ్యాప్తంగా జూన్ 12వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఇళ్లను ప్రారంభిస్తున్న నేపథ్యంలో జిల్లాకు కేటాయించిన 9432 గృహాల లక్ష్యాన్ని ఇళ్ల నిర్మాణాలను మే 31వ తేదీలోగా పూర్తి చేయాలని హౌసింగ్ ఇంజనీర్లు ఎంపీడీఓలను కలెక్టర్ ఆదేశించారు. కేటాయించిన లక్ష్యంలో ఇప్పటివరకు 2857 ఇళ్లు పూర్తి చేశారని మిగిలిన లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు పూర్తిస్థాయి శ్రద్ధ పెట్టాలని సూచించారు. రూఫ్ స్థాయిలో ఉన్న 1804, రూఫ్ కాస్ట్ లో వున్న 592 గృహాలు వెంటనే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లను కలెక్టర్ ఆదేశించారు. గృహ నిర్మాణాల ప్రకటిపై ప్రతివారం సమీక్షిస్తానని వారం వారం ప్రగతి కనపడేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడానికి అదనంగా ఇస్తున్న ఆర్థిక ప్రోత్సాహాన్ని ఎస్సీ, బీసీలకు 50వేలు, ఎస్టీలకు 75వేలు, చెంచు పివిటిజిలకు లక్ష రూపాయలు ఇచ్చే అంశాన్ని లబ్ధిదారులకు వివరించి ఇళ్ల నిర్మాణాలకు ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు.

**ఉపాధి వేతన దారుల సరాసరి దినసరి రేటును గణనీయంగా పెంచండి.**

గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద వేతన దారులకు ప్రతి రోజు పనిదినాలు తప్పనిసరిగా కల్పించి ఉపాధి వేతన దారుల సరాసరి దినసరి రేటును గణనీయంగా పెంచాలని సంబంధిత క్షేత్ర స్థాయి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రధానంగా సోక్ పిట్స్, పశువుల షెడ్స్, పశువుల నీటి తొట్ల నిర్మాణ ప్రగతి ఆశించిన రీతిలో లేదని కేటాయించిన లక్ష్యం పూర్తి చేసేలా శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తపల్లి, వెలుగోడు, పాములపాడు మండలాల్లో ఉపాధి వేతన దారుల సరాసరి దినసరి రేటు 250 రూపాయలు రావడం లేదని యావరేజ్ రేటు గణనీయంగా పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రజా దిన పత్రిక రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం
9948814188, 9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన
సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న
ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో
స్టాప్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను.
ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం
చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు
కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల
నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు,
శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com